


# విజయభాను

46 Years of Excellence
విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, గురువారం 07-06-2023 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 220 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## పోలవరాన్ని మంచి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దాలి



- పోలవరంలో సీఎం జగన్ పర్యటన.. పనుల పరిశీలన
- అధికారులతో సమీక్ష.. దిశా నిర్దేశం

పోలవరం (విజయభాను న్యూస్) : పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమగ్రంగా పరిశీలించారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు, దెబ్బతిన్న డయాఫ్రం వాల్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు.

గత సీజన్‌లో అనూహ్యంగా వచ్చిన వరద విపత్తును తట్టుకునేందుకు పెంచిన ఎగువ కాఫర్ డ్యాం ఎత్తు, ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న దిగువ కాఫర్ డ్యాం పనులను కూడా సీఎం దగ్గరుండి పరిశీలించారు.

### అధికారులతో సమీక్ష

అదే విధంగా గత ప్రభుత్వంలో ప్రణాళిక లోపం వల్ల దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను సీఎం జగన్ పరిశీలించారు. డయాఫ్రం వాల్ ప్రాంతంలో కొట్టుకుపోయిన ఇసుకను నింపే పనులను, వైబ్రో కాంపాక్షన్ పనులను పరిశీలించిన సీఎం.. డయాఫ్రం వాల్ ప్రాంతంలో పునర్ నిర్మాణాలు, ఈసీఆర్‌ఎఫ్ డ్యాం నిర్మాణలపై అధికారులతో చర్చించారు. అనంతరం ప్రాజెక్టు వద్ద అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జతన్ సమీక్షా సమావేశం నిర్వహించారు పోలవరం ప్రాజెక్టులో తొలిదశను పూర్తిచేయడానికి అవసరమైన నిధులను ఇచ్చేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందని అధికారులు తరువాయి 2లో..




## అమర్‌నాథ్ యాత్రలో దాడికి.. పాక్ ఉగ్రవాదుల కుట్ర..?



న్యూఢిల్లీ: త్వరలో జరగనున్న వార్షిక అమరనాథ్ యాత్ర కు ఉగ్ర ముప్పు పొంచి ఉంది. ఈ యాత్రను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయాలని పాకిస్థాన్ కేంద్రంగా విధ్వంసాలకు పాల్పడే ఉగ్రవాదులు కుట్ర పన్నుతున్నట్లు సమాచారం రావడంతో భద్రతా సంస్థలు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియాల్లో కథనాలు వచ్చాయి. అమర్‌నాథ్ యాత్ర కాన్వాయ్, భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులుజరగొచ్చని నిఘా వర్గాల నుంచి సమాచారం వచ్చినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఇద్దరు కశ్మీరీ యువకులకు దాడి బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. రాజౌరీ–పూంఛ్, పిర్ పంజాల్, చీనాబ్ వ్యాలీ తదితర ప్రాంతాల్లో ఉగ్రదాడులు జరగొచ్చని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దీంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. దాడులకు పాల్పడతారని అనుమానిస్తున్న ఆ ఇద్దరు యువకుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. వారి ఇళ్లు, కుటుంబసభ్యులపైనా నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. దక్షిణ కశ్మీర్ లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర వార్షిక యాత్ర జులై 1 నుంచి ప్రారంభం కానుంది. ఆగస్టు 31 వరకు యాత్ర కొనసాగుతుంది. ఈ మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు ఏటా లక్షల మంది యాత్ర చేపడతారు. అయితే, ఈ యాత్ర కు ఉగ్రవాదుల ముప్పు పొంచి ఉన్నట్లు ఎప్పటికప్పుడు నిఘా వర్గాలు హెచ్చరిస్తూనే ఉంటాయి. 2017లో అమర్‌నాథ్ యాత్రికుల బస్సుపై లష్కరే తోయిబా ఉగ్రవాదులు జరిపిన దాడిలో 8 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## స్టీరింగ్ విరగడంతో ఆర్టీసీ బస్సు బోల్తా.. 19 మందికి గాయాలు



నరసన్నపేట, (విజయభాను న్యూస్) : శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట సమీపంలో ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. బస్సు శ్రీకాకుళం నుంచి పాతపట్నం వైపు వెళ్తుండగా.. జాతీయ రహదారిపై కోమర్తి జంక్షన్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్టీరింగ్ విరిగిపోవడంతో బస్సు అదుపు తప్పింది. ఈ ఘటనలో డ్రైవర్, కండక్టర్ సహా 19 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం కారణంగా హైవేపై వాహనాలు నిలిచి పోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

## ఒడిశా రైలు దుర్ఘటన..విద్యుత్ షాక్‌తోనే 40 మంది మృతి..



భువనేశ్వర్, (విజయభాను న్యూస్) : ఒడిశాలో గతవారం మూడు రైళ్లు ఢీకొన్న ఘోర ప్రమాదం లో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 278 మంది దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. అయితే ఇందులో కనీసం 40 మంది విద్యుత్ షాక్‌వల్లే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షించిన ఓ పోలీసు అధికారి వెల్లడించారు. ప్రమాదం తర్వాత ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ సిబ్బంది.. పట్టాలు తప్పిన బోగీల నుంచి మృతదేహాలను బయటకు తీశారు. అయితే ఇందులో కనీసం 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలైన ఆనవాళ్లు కన్పించలేదని సదరు పోలీసు అధికారి తెలిపారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) కూడా తమ ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో లైవ్ ఓవర్‌హెడ్ కేబుల్ తెగి బోగీలపై పడిందని, దీంతో విద్యుత్ షాక్ జరిగిందని రైల్వే పోలీసులు

## భారత యుద్ధ నౌక ఐఎన్ఎస్ సాత్పురా




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ఇండోనేసియాలో జరిగే మల్టీలేటరల్ నేవల్ ఎక్సర్‌సైజ్ కుమడో(ఎంనెక్)–2023లో పాల్గొనేందుకు తూర్పు నౌకాదళం నుంచి ఐఎన్ఎస్ సాత్పురా యుద్ధ నౌకను భారత నేవీ పంపించింది. సాత్పురాలో మకస్సర్ తీరానికి చేరుకున్న భారత నౌకాదళ బృందానికి అక్కడి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ నెల 8 వరకు ఆసియా దేశాల ఆధ్వర్యంలో విన్యాసాలు జరుగునున్నాయి.

సిటీ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో భారత నౌకాదళ బృందం పాల్గొంది. అలాగే ఇండోనేసియాలో త్వరలో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు సంబంధించి ఆ దేశ అధ్యక్షుడు జోకో విడోడో సమీక్ష నిర్వహించారు. ఇందులో సముద్ర భద్రతపై చర్చించారు.

## హనుమాయమ్మ మృతిపై జోక్యం చేసుకోండి

**డీజీపీ సహా పలువురు అధికారులను ఆ పార్టీ అధినేత చంద్రబాబు లేఖలు**



అమరావతి, (విజయభాను న్యూస్) : ప్రకాశం జిల్లాలో తెదేపా నేత భార్య, హనుమాయమ్మ మృతిపై డీజీపీ సహా పలువురు అధికారులను ఆ పార్టీ అధినేత చంద్రబాబు లేఖలు రాశారు. ఎస్సీ మహిళ మృతిపై జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు జాతీయ ఎస్సీ కమిషన్, జాతీయ మానవ హక్కుల తరువాయి 2లో..

## కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరణ



అమరావతి, (విజయభాను న్యూస్) : ఏపీలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2014 జూన్ 2వ తేదీ నాటికి అయిదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరణ చేస్తున్నట్టు మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. కాగా, మంత్రి బొత్స సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణపై త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయనున్నట్టు



# పోలవరాన్ని మంచి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దాలి



వెల్లడించారు. రూ. 12,911.15 కోట్లు ఇచ్చేందుకు ఆమోదం తెలుపుతూ కేంద్ర ఆర్థికశాఖ మెమోరాండం జారీచేసిందని, దీన్ని కేంద్ర జలశాఖకు లేఖద్వారా తెలిపిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రణాళిక లోపం వల్ల దెబ్బతిన్న డయాఫ్రం వాల్ ప్రాంతంలో నిర్మాణాల కోసం అదనంగా రూ.9 వేల కోట్లు ఇందులో భాగంగా ఇచ్చిందని తెలిపారు. కాంపొండ్‌వారీ బిల్లుల చెల్లింపు వల్ల ప్రాజెక్టు నిర్మాణాలు ఆలస్యం అవుతున్న విషయాన్నిపరిగణలోకి తీసుకుని దానికి కేంద్ర మినహాయింపులు కూడా ఇచ్చిందని చెప్పారు. ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరాయంగా సంప్రదింపులు, చర్చలు జరిపి, ప్రత్యేక దృష్టిపెట్టడంతోనే ఇది సాధ్యమైందని అధికారులు తెలియజేశారు.

గైడ్‌వాల్‌లో చిన్న సమస్యను విపత్తు మాదిరిగా చూపిస్తున్నారు: గైడ్‌వాల్‌పై సమీక్షా సమావేశంలో ప్రస్తావన. గైడ్‌వాల్ డిజైన్లన్నీ కేంద్ర జలసంఘం – సీడబ్ల్యూసీ ఖరారుచేసిందని, వారి ఆమోదంతోనే పనులు చేశామని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వచ్చిన సమస్యను కూడా వారికి నివేదించామని తెలిపారు. దీన్ని సరిదిద్దడం పెద్ద సమస్యకాదని, సీడబ్ల్యూసీ పరిశీలన కాగానే వారి సూచనల మేరకు వెంటనే మరమ్మతులు చేస్తామని చెప్పారు.

**కీలక పనుల్లో గణనీయ ప్రగతి:**

పోలవరం ప్రాజెక్టులో కీలక పనుల్లో ప్రగతిని అధికారులు సీఎంజగన్‌కు వివరించారు. స్పిల్‌వే కాంక్రీట్ పూర్తయ్యింది. 48 రేడియల్ గేట్లు పూర్తిస్థాయిలో పెట్టారు. రివర్ స్లూయిస్ గేట్లు పూర్తయ్యాయి. ఎగువ కాఫర్ డ్యాంకూడా పూర్తయ్యింది. దిగువ కాఫర్ డ్యాం పూర్తయ్యింది.

గ్యాప్ -3 వద్ కాంక్రీట్ డ్యాం పూర్తయ్యింది. పవర్‌హౌస్‌లో సొరంగాల తవ్వకం పూర్తయ్యింది.

అప్రోచ్ ఛానల్ పనులు దాదాపుగా పూర్తికావొచ్చాయి. ఈసీఆర్ఎఫ్ డ్యాంలో దెబ్బతిన్న గ్యాప్-1 ప్రాంతంలో ఇసుక నింపే కార్యక్రమం పూర్తయ్యింది. ఆప్రాంతంలో వైబ్రో కాంపాక్షన్‌కూడా పూర్తయ్యింది. ఈసీఆర్ఫ్ గ్యాప్-2 ప్రాంతంలో నింపడానికి అవసరమైన 100శాతం ఇసుక రవాణా పూర్తయ్యింది. ఇక వాటిని నింపే పనులు చురుగ్గా ముందుకు సాగుతున్నాయి. నిర్వాసిత కుటుంబాల్లో 12658 కుటుంబాలను ఇప్పటికే తరలించామని అధికారులు తెలిపారు.

**దయాఫ్రం వాల్‌ను వీలైనంత త్వరగా పూర్తిచేయాలి: సీఎం**

దెబ్బతిన్న దయాఫ్రం వాల్‌ను త్వరగా పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. ఇది పూర్తైతే మెయిన్ డ్యాం పనులు చురుగ్గా కొనసాగడానికి అవకాశం ఉంటుందన్నారు. డిసెంబర్ కల్లా పనులు పూర్తిచేయడానికి కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని అధికారులు తెలిపారు.

**నిర్వాసిత కుటుంబాలకు పునరాసంపైనా సీఎం సమీక్ష**

పునరావాసం కాలనీల్లో అన్ని సామాజిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. కాలనీలు ఓవైపు పూర్తవుతున్న కొద్దీ, సమాంతరంగా వీటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలి. నిర్వాసిత కుటుంబాల్లో 12658 కుటుంబాలను ఇప్పటికే తరలించామని అధికారులు చెప్పారు. షెడ్యూలు ప్రకారం నిర్వాసిత కుటుంబాలను తరలించేలా చూడాలని సీఎం ఆదేశించారు.

**పోలవరాన్ని మంచి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దాలి**

పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని అద్భుతమైన టూరిజ్టు ప్రాంతంగా తీర్చిదిద్దాలి. పోలవరం వద్ద మంచి బ్రిడ్జిని నిర్మించాలి. పర్యాటకులు ఉండేందుకు మంచి సదుపాయాలతో ఇక్కడ హోటల్ ఏర్పాటుకూడా చర్యలు తీసుకోవాలి. మరిన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటుతో మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి.



## ఒడిశా రైలు దుర్ఘటన..విద్యుత్ షాక్‌తోనే
# 40 మంది మృతి..

తెలిపారు. "కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొట్టిన తర్వాత ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ఇందులో కొన్ని పక్కనున్న ట్రాక్‌పై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో బెంగళూరు-హావ్‌డా ఎక్స్‌ప్రెస్ రావడంతో.. ఆ రైలు పట్టాలు తప్పిన కోరమాండల్ బోగీలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఓవర్‌హెడ్ లోటెన్షన్ లైన్ విద్యుత్ తీగలు తెగి బోగీలపై పడ్డాయి. దీంతో విద్యుదాఘాతం కూడా చోటుచేసుకుంది. బోగీల మధ్య నలిగిపోవడంతో చాలా మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమయ్యాయి. అయితే, దాదాపు 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలు కన్పించలేదు. రక్తస్రావం జరిగిన ఆనవాళ్లూ లేవు. బోగీలపై లోటెన్షన్ వైర్ పడి విద్యుత్ ప్రసరించడంతో వీరు కరెంట్ షాక్‌కు గురై చనిపోయి ఉండొచ్చని భావిస్తున్నాం" అని ఆ పోలీసు అధికారి వెల్లడించారు.

ఈ ప్రమాదంపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ దుర్ఘటన వెనుక కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు రావడంతో సీబీఐ రంగంలోకి దిగింది. నేడు ఘటనాస్థలానికి వెళ్లిన సీబీఐ అధికారుల బృందం దర్యాప్తు ప్రారంభించింది.

# హనుమాయమ్మ మృతిపై జోక్యం చేసుకోండి

కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌కు కూడా లేఖలు రాశారు. హనుమాయమ్మ మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలని కోరారు. ఘటనలో వైకాపా నేతలకు పోలీసుల సహకారంపైనా విచారించాలన్నారు. మృతురాలి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని, ఆమె కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టంగుటూరు మండలం రావివారిపాలేనికి చెందిన తెదేపా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుధాకర్ భార్య హనుమాయమ్మను సోమవారం కొండలరావు అనే వ్యక్తి ట్రాక్టర్‌తో ఢీ కొట్టి హత్య చేసిన సంగతి తెలిసిందే. కొండపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి అనుచరుడిగా సుధాకర్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సుధాకర్ భార్య హనుమాయమ్మ అదే గ్రామంలో అంగన్‌వాడీ టీచర్. స్థానిక వైకాపా నాయకుడు సవలం కొండలరావు, సుధాకర్ కుటుంబాల మధ్య పొలం తగాదాలున్నాయి. సోమవారం వైకాపా నియోజకవర్గ బాధ్యుడు వరికూటి అశోక్‌బాబు తూర్పునాయుడుపాలెంలోని ఎమ్మెల్యే స్వామి ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టారు. దీన్నిఅడ్డుకునేందుకు తెదేపా శ్రేణులతోపాటు సుధాకర్ ఉదయాన్నే తూర్పునాయుడుపాలెం వెళ్లారు. ఇదే సమయంలో ఉదయం అంగన్‌వాడీ పాఠశాలకు వెళ్లిన హనుమాయమ్మ.. మధ్యాహ్న సమయంలో ఇంటికి వచ్చారు. ఇంటి ఎదుట రహదారి పక్కన నిల్చుని కుమార్తె మాధురిని మంచినీళ్లు తేవాలని పిలిచారు. ఆమె నీళ్లు తెచ్చి తల్లికిచ్చి తిరిగి లోపలికి వెళ్లారు. ఇంటి గోడ పక్కన నిల్చుని మంచినీళ్లు తాగుతున్న హనుమాయమ్మను అప్పటికే అక్కడ ట్రాక్టర్‌తో వేచి ఉన్న సవలం కొండలరావు వేగంగా వెనక్కి వచ్చి గొర్రుతో ఢీకొట్టాడు. కింద పడిన ఆమె ఇంకా ప్రాణాలతో ఉందేమో అనే అనుమానంతో మరోసారి ట్రాక్టర్‌తో తొక్కించడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది.

# కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ

తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమేనని అన్నారు. అలాగే, తర్వలోనే కొత్త పీఆర్సీ కమిటీ నియామకం ఉంటుందని వెల్లడించారు. కొత్త పెన్షన్ విధానంపై కేబినెట్‌లో చర్చించి మెరుగైన విధానం తీసుకొస్తాం. ఉద్యోగులకు ఖచ్చితంగా పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల కోరిక మేరకు నాలుగేళ్లలో 16 వాయిదాల్లో మొత్తం పీఆర్సీ బకాయిలు చెల్లించడానికి అంగీకరించినట్టు స్పష్టం చేశారు.

# రైతును బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస : రైతు అన్నం పెట్టే వానిగా ఉండాలని,చేయిచాచే వానిగా ఉండకూడదని భావించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఏ సందర్భం లో కూడా రైతు ఇబ్బంది పడకూడదని రైతుకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం తెలిపారు. రైతును బలోపేతం చేయడానికి చిత్తశుద్ధి తో ప్రభుత్వం పై చేస్తోందని అన్నారు. మంగళవారం ఆముదాలవలస నియోజకవర్గం నాలుగు మండలాలకు సంబంధించి పట్టణంలో యంత్ర సేవా పథకం రెండవ విడత క్రింద రైతులకు యంత్ర పరికరాలను అందజేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ యంత్ర పరికరాల పంపిణీ లో ప్రభుత్వం గ్రూప్ కు 40 శాతం సబ్సిడీని,50 శాతం బ్యాంకు ఋణం గా అందజేస్తుందని,10 శాతం మాత్రమే గ్రూప్ సభ్యులు చెల్లిస్తే సరిపోతుందని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా తక్కువకే బహిరంగ మార్కెట్ లో దొరికితే రైతు తీసుకోవచ్చుని స్పష్టం చేసారు. ఒక్కో రైతు భరోసా కేంద్రానికి 15 లక్షల విలువైన యంత్ర పరికరాలను అందజేయడం జరుగుతోందని, దీనివలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. రైతులకు విత్తనం నుండి విక్రయం వరకు ఆర్.బి.కె ల ద్వారానే జరుగుతోందని తెలిపారు. ఏ రాష్ట్రం లో లేని విధంగా మన రాష్ట్రం లో ప్రభుత్వం రైతుకు అన్ని విధాలుగా సహకారాన్ని అందిస్తుందన్నారు.ఖరీఫ్ సీజన్ ముందు ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందని,వైయస్సార్ యాత్ర సేవా పథకం కింద ఆధునిక పనిముట్లను రైతులకు అందుబాటులో ఉంచుతుందన్నారు.ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలోని వ్యవసాయ సలహా మండలి నిర్దేశించిన అద్దె మేరకు యంత్ర పరికరాలను అందజేయనున్నట్లు స్పష్టం చేశారు.రైతులు తక్కువ పెట్టుబడి తో అధిక ఆదాయం సాధించేలా వ్యవసాయ అధికారులు మెళుకువలు,సూచనలు చేయాలని అన్నారు.

ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని సులభ సాటిగా చేసుకోవాలని సూచించారు.రబీ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను సంక్రాంతికి పండుగలోగా అధికార యంత్రాంగం పూర్తి చేసిందని,ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలును మరింత మెరుగ్గా కొనుగోలు ప్రక్రియను పక్కా ప్రణాళిక ప్రకారం చేసేలా సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి సర్కార్ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ట్రాక్టర్లను జండా ఊపి స్పీకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకాన్ని ఎత్తే కుట్రను తిప్పికొట్టాలి : సిఐటియు

విజయనగరం : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచి, పథకాన్ని ఎత్తేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటన పోరాటాల ద్వారా తిప్పుకొట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.రామమూర్తి నాయుడు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏ.సత్యారావు, రాజాం మండలం రాజయ్య పేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు పిలుపునిచ్చారు. మంగళవారం రాజా మండలం రాజయ్య పేట గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ ... కేంద్ర బడ్జెట్ లో 2023-24 సంవత్సరానికి రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించి, 30 శాతం తగ్గించి పథకానికి తూట్లు పొడిచారని, మరోపక్క మెటీరియల్ పనులు శాతం పెంచి కూలీలు పనులు శాతం తగ్గించారని, నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్న కూడా 15 రూపాయలు మాత్రమే కూలి రేట్లు పెంచడం అన్యాయమని అన్నారు. గత 17 సంవత్సరాలుగా ఒక్క పూట పనిచేసి కూలీలకు ఇప్పుడు రెండు పూటల పనిచేయాలని నిబంధనలను పెట్టడం దుర్మార్గమైన చర్యని, తీవ్రంగా విమర్శించారు. సెల్ఫోన్‌లు ఇవ్వటంలేదు. ఇదెక్కడి అన్యాయం ? అని ప్రశ్నించారు. మంచినీరు, మజ్జిగ, పలుగు, పార, తట్ట, టెంట్లు, మెడికల్ కిట్లు ఇవ్వడం మానేశారని చెప్పారు. పరికరాలు, సౌకర్యాలు లేకుండా పనిచేయగలరా ? అని అడిగారు. ఉపాధి పథకాన్ని ఎత్తివేసే కుట్రను తిప్పికొట్టి రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

# పార్కుపై పర్యావరణ ప్రభావ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం

## కలెక్టర్ డా.కృతికా శుకా




కాకినాడ, (విజయభాను న్యూస్) : సెజ్ లిమిటెడ్ ప్రతిపాదించిన బహుళ ఉత్పత్తుల పారిశ్రామిక పార్కు (ఎంపీఐపీ)కు సంబంధించి పర్యావరణ ప్రభావ అంచనాలపై నాలుగు రెవెన్యూ గ్రామాల పరిధిలోని ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. మంగళవారం తొండంగి మండలం, ఏవీనగరం గ్రామం పరిధిలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఫౌండేషన్ భవనం వద్ద పారిశ్రామిక పార్కుకు సంబంధించి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. కలెక్టర్ డా. కృతికా శుక్లా సమక్షంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎన్.అశోక్‌కుమార్ ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. తొలుత కాకినాడ సెజ్ ప్రతినిధులు ప్రతిపాదిత పారిశ్రామిక పార్కు వివరాలతో పాటు ప్రాజెక్టు పర్యావరణ ప్రభావ అంచనాల నివేదికలోని అంశాలను వివరించారు. 4,072.63 ఎకరాల్లో మల్టీ ప్రొడక్ట్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకానుందని.. పార్కులో మౌలిక వసతుల అభివృద్ధి వ్యయం రూ. 2,500 కోట్లుగా అంచనా వేసినట్లు వెల్లడించారు. అదే విధంగా భూ సేకరణ, పునరావాసం, ఉపాధి కల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రతిపాదిత పరిశ్రమలు, ఘన, ద్రవ వ్యార్థాల నిర్వహణ, గ్రీన్ బెల్ట్ ఏర్పాటు, పర్యావరణ నిర్వహణ ప్రణాళిక (ఈఎంపీ), నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు తదితరాలకు సంబంధించిన అంశాలను వివరించారు. యు.కొత్తపల్లి మండలంలోని పొన్నాడ, రమణక్కపేట, శ్రీరామపురంబీ తొండంగి మండలంలోని ఏవీ నగరం, కె.పెరుమాళ్లపురం, కోదాడ పంచాయతీల పరిధిలోని ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కొందరు కోరగా.. నిరుద్యోగ యువతకు వీలైనంత త్వరగా ఉపాధి కల్పించాలని కోరారు. బల్క్ డ్రగ్ పరిశ్రమ వ్యర్థాల నిర్వహణపై కొందరు సందేహాలు వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 2006, సెప్టెంబర్ 14న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం కాకినాడ సెజ్ లిమిటెడ్-మల్టీ ప్రొడక్ట్ పారిశ్రామిక పార్కుపై పర్యావరణ ప్రభావ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 36 మంది నేరుగా తమ అభిప్రాయాలను తెలియజేశారని.. అదే విధంగా 60కి పైగా రాతపూర్వక అభిప్రాయాలు వచ్చాయని వెల్లడించారు. అభిప్రాయాలను వ్యక్తం చేస్తామంటూ వచ్చిన ప్రతి ఒక్కరిని స్టేజ్‌పైకి ఆహ్వానించి సమగ్రంగా అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకొని రికార్డు చేసినట్లు వివరించారు. మత్స్యరంగ ఉపాధి, హేచరీలు తదితరాలకు సంబంధించి ప్రజలు అభిప్రాయ వ్యక్తీకరణ చేశారని.. అదే విధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతులు, ఉద్యోగాలు తదితరాల గురించి కూడా విజ్ఞప్తులు, డిమాండ్లు వచ్చినట్లు తెలిపారు. వీటన్నింటినీ కాకినాడ సెజ్ లిమిటెడ్ దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా చూడనున్నట్లు కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు.

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రికార్డు చేసిన అన్ని అంశాలను కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు పంపనున్నట్లు వెల్లడించారు.

కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎన్.అశోక్ కుమార్ మాట్లాడుతూ కాకినాడ సెజ్ లిమిటెడ్ ప్రతిపాదిత బహుళ ఉత్పత్తుల పారిశ్రామిక పార్కుకు పర్యావరణ అనుమతులు తీసుకునే క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు.

# ఉక్కు కర్మాగారం అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం



గాజువాక (విజయభాను న్యూస్) : నియోజకవర్గంలో ఉక్కునగరం పోలింగ్ నంబరు 41 నుండి 47 వరకు బీజేపీ బూత్ కమిటీలను మంగళవారం నియమించి సరల్ యాప్ నమోదు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు పలు సూచనలు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అభివృద్ధి చేయడం కేవలం బీజేపి వలనే సాధ్యమని అన్నారు. విపక్షాలు కేవలం రాజకీయం చేస్తున్నాయని అన్నారు. ఉక్కునగరం మండల అధ్యక్షులు పాతర్లపల్లి నాగేశ్వరరావు ఆద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఓటర్లను కలసి ఓటు నమోదు చేసారు. ఈ కార్యక్రమంలో గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు,వార్డు అధ్యక్షులు విశాల్ ప్రదాన కార్యదర్శి జగ్గారావు, మహంతి తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత స్థాయి సమావేశంకు తరలిరండి

## మాజీ మంత్రి కోండ్రు



రాజాం, విజయభాను న్యూస్ : మాజీ మంత్రి రాజాం నియోజకవర్గం ఇంచార్జి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఉదయం 09:00 గంటలకి శ్యాంపురం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం లో భవిష్యత్ గ్యారంటీ అనే కార్యక్రమం పై నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించ నున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమానికి రాజాం నియోజకవర్గంలో ఉన్న వంగర, సంతకవిటి, రాజాం టౌన్, రాజాం రూరల్, రేగిడి ఆమదాలవలస మండలాల నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు,వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీ టీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు,క్లస్టర్ ఇంచార్జు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జిలు, సెక్షన్ ఇంచార్జిలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొనాలని కోండ్రు మురళీమోహన్ పిలుపునిచ్చారు.

# వేసవి కరాటే శిబిరం ముగింపు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : కరాటేలో రెమో లయన్స్ (డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో వేసవి శిబిరం ద్వారా పిల్లలకు విశిష్టమైన సేవలు అందించారని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు. స్థానిక సిడర్ స్కూల్ ప్రాంగణంలో జీవి ఎంసీ మరియు రెమో లయన్స్ సంయుక్తంగా నిర్వహించిన వేసవి కరాటే శిబిరం ముగింపు కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ భీమిలి పరిసర ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు రెమో లయన్స్ సంస్థ ద్వారా కరాటే మరియు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా రాణించేటప్పుడే పిల్లలో నైపుణ్యం వృద్ధి చెందుతుందని అన్నారు. పిల్లల్లో నైపుణ్యం వృద్ధి కోసం రెమో యాదవ్ చేసిన కృషి చాలా గొప్పదని, అన్నారు. రెమో యాదవ్ మాట్లాడుతూ వేసవి శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు బెల్ట్ లను ప్రధానం చేసా మని అన్నారు. అదేవిదంగా ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇండో నేపాల్ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్ పోటీలో రెమో లయన్స్ టీమ్ కి 20 పధకాలు లభించాయని అన్నారు. అందులో గోల్డ్ 7, సిల్వర్ 6, బ్రాంజ్ 7 పధకాలు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడర్ స్కూల్ డైరెక్టర్ సుజిత్ సార్, సియారెన మేడమ్, బూర శ్రీను, వరహాలు, సతీష్, రమణ, ఎమ్ టి వి ప్రసాద్ తో పాటు అసోసియేషన్ నుండి రాంబాబు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మతల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన

## సర్పంచ్ చింతకాయల



పరవాడ (విజయభాను న్యూస్): పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో కొలువైన ముత్యాలమ్మపాలెం ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి పండుగ సందర్భంగా అనకాపల్లి జీల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,గ్రామ సర్పంచ్ ,మరియు ముత్యాలమ్మ మరియు ఆదిదేవతల ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ శ్రీ చింతకాయల సూజాత ముత్యాలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారికి, పసుపు కుంకుమలు, చీరెసారెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు కోవిరి చిన ముత్యాలు, కణితి చినసోమేశ్వరరావు అప్పలరాజు గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మతల్లి ని దర్శించుకున్న

## మాజీ మంత్రి బండారు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం లో ముత్యాలమ్మపాలెం పంచాయతీలో కోలివైన ముత్యాలమ్మపాలెం పంచాయితీ ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీ ముత్యాలమ్మతల్లి మరియు అది దేవతల పండుగ సందర్భముగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ముత్యాలమ్మ నీ దర్శనము చేసుకోనీ ప్రత్యేక పూజా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాసవరపు అప్పల నాయుడు (మాజీ ఎంపీపీ ), అప్పలనాయుడు (రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య దర్శి) చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు) శ్రీరామ్ మూర్తి (ఎంపీటీసీ), సురాడ బంగార్రాజు (ఎంపీటీసీ) చిన్నా రావు (సీనియర్ టిడిపి నాయుకులు) చింతకాయల అమర్ (జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతకాయల ముత్యాల రావు,సురాడ ఎల్లాజీ,, చిన్నారావు, సతీష్, సురాడ కృష్ణ, తిత్తి మహేశ్,అర్జిల్లి నూకరాజు, తదితరులు నాయకులూ, కార్యకర్తలను పాల్గోన్నారు.

### అంగన్వాడీ, మినీ అంగన్వాడీ, ఆయా పోస్టులకు

# ధరఖాస్తులు ఆహ్వానం

భీమునిపట్నం , విజయభాను న్యూస్ : భీమిలి డివిజన్ లో ఖాళీ అయిన అంగన్వాడీ కార్యకర్త,మినీ అంగన్వాడీ కార్యకర్త,ఆయా పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎం.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. భీమిలి నియోజకవర్గం లో అంగన్వాడీ కార్యకర్త పోస్ట్ (ఎస్.సి), పి.మూలకుద్దు, శొంత్యాం లో అంగన్వాడీ ఆయా పోస్టులకు కురపిల్లి(బిసి" డి "),గెద్దపేట (ఎస్ టి),పాతపాలెం(ఎస్.సి), విజయరాం పురం( ఎస్.సి) కంచేరు పాలెం(ఎస్.సి), దిబ్బమీదపాలెం(ఎస్.సి) వలందపేట( ఎస్.సి) వెల్లంకి( ఓ హెచ్), పుక్కిళ్ళపాలెం(ఓ హెచ్) వెంపాడ వారివీధి(ఎస్.టి) కుమ్మరి వీధి ఆర్ వి (బి.సి బి) పోస్టులుఖాళీగా ఉన్నాయనీ తెలిపారు. 10 వ తరగతి పాసయిన వివాహిత 21 నుంచి35 ఏళ్ళలోపు వయస్సు ఉన్న మహిళలు అర్హులనీ చెప్పారు. ధరఖాస్తులు చేసుకోవాలను కునేవారు నివాసం,కుల ,విద్యార్హత,వివాహిత ధృవీకరణ పత్రాల జెరాక్స్ లను గెజిటెడ్ అధికారి చే సంతకం చేయించి జూన్ 15 లోపు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలనీ చెప్పారు. మరిన్ని వివరాలకు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలనీ ఆమె కోరారు.

# అన్నదాన కార్యక్రమం



భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి గ్రామ దేవత శ్రీనూకాలమ్మ అమ్మవారి ఆలయంలో కీర్తిశేషులు చౌదరి సత్యారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గుడి ప్రాంగణంలో ప్రతీ మంగళవారం అన్నదాన కార్యక్రమం ను గత మంగళవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈరోజు 2 వ వారం అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు చౌదరి సత్యరాజు,చౌదరి వెంకటేష్ లు మాట్లాడుతూ నూకాలమ్మ తల్లి దర్శనానికి వచ్చిన భక్తులకు అమ్మవారి దర్శనం అనంతరం అన్నదాన టోకెన్లు ఇవ్వబడుననీ,భక్తులు వినియోగించుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు ప్రగడ చంటి, ,కోనాడ రాజశేఖర్ కాసరపు ఎల్లాజీ, సందీప్ , సూరి తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ నూతన తహసీలధర్ గా పి.కనకారావు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ నూతన తహసిల్దార్ గా పీ.కనకారావు ను నియమిస్తూ ఇటీవల సర్కార్ ఉత్తర్వులు జారీ చేశారు.. ఈయన నాతవరం తహసిల్దార్ గా విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీలో భాగంగా పరవాడ తహసిల్దార్ గా విచ్చేయుచున్నారు... ఇప్పటివరకు పరవాడ తహసిల్దార్ గా విధులు నిర్వర్తించిన వి ప్రకాష్ రావును మునగపాక తహసిల్దార్ గా బదిలీ చేశారు.. ఇంకా పరవాడ తహసిల్దారిగా పి కనకారావు బాధ్యతలు స్వీకరించవలసి ఉంది..

# సాంస్కృతిక అంశాలతో సామాజిక అవగాహన



ములగాడ (విజయభాను న్యూస్): సాంస్కృతిక అంశాలైన నాటికలు, నృత్యాలు, కళారూపాల ద్వారా సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కలిగించాలని జాతీయ సేవా పథక కార్యకర్త కె.లావణ్య అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం ఆమె చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ- సమాజంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని రూపుమాపడానికి కళారూపాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అందుకే చిన్నారులు, యువకులు చిన్న చిన్న నాటికలను, నృత్య రూపకాలను నిరంతరం అభ్యసించాలని అన్నారు. సమావేశానికి ప్రముఖ కవి కె.సత్తి రాజు అధ్యక్షత వహించారు. సమావేశంలో కార్మిక నాయకులు బి.సత్యానందం, గ్రంథాల యాధికారి వి.అజయ్ కుమార్ మాట్లాడారు. అనంతరం చిన్నారులకు నాట్యంలో శిక్షణను లావణ్య ఇచ్చారు. ఈ సందర్భంగా లావణ్యను జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అభినందించారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి 12వ వార్షికోత్సవం



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా మాటూరు గ్రామంలో శ్రీమాతా గోవింద మాంబ వీరబ్రహ్మేంద్రస్వామి 12వ వార్షికోత్సవం మాటూరు మండల కమిటీ సంఘ సభ్యుల కు కార్యక్రమం జరిగినది..

ఈ కార్యక్రమానికి...

ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు, విశాఖ జిల్లా అధ్యక్షులు శివకోటి శ్రీనివాస రావు,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మరియు బీసీ సంఘం జనరల్ సెక్రెటరీ దిమిలి రాజేష్, ప్రధాన కార్యదర్శి గానుగుల బాబ్జి, జిల్లా కన్వీనర్ మరియు రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కోలాంటి రాజు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి మోజు ఆశాజ్యోతి మేడంగారు జిల్లా ఉపాధ్యక్షులు దిమిలి రమేష్ అనకాపల్లి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బుద్ధ లహరి అనకాపల్లి కన్వీనర్ బిళ్ళకుర్తి సత్య నారాయణ చోడవరం నియోజకవర్గం కన్వీనర్ చుక్కా వెంకట సత్తిరాజు జిల్లా సలహా కమిటీ సభ్యులు మాడుగుల మండలం రోలుగుంట మండలం మండలాలు పాల్గొనడం జరిగింది.

# వాతావరణం లో జరుగుతున్న మార్పులను వివరిస్తూ

## ఎస్ఓఎస్ బాలికలు అవగాహన ర్యాలీ



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : స్థానిక ఎస్ ఓ ఎస్ లో ఎన్విరాన్మెంట్ ని పుర్కరించు కొని బాలికలు స్వచ్ఛందంగా స్థానిక బీచ్ లోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు వాతావరణం లో జరుగుతున్న మార్పులను వివరిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు గ్రామంలో వాతావరణ పరిరక్షణ దాని ఆవశ్యకతను తెలియజేస్తూ శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని చేసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి థీమ్ చార్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓఎస్ డైరెక్టర్ రవీంద్ర కోన అసిస్టెంట్ డైరెక్టర్లు సిబ్బంది కృష్ణ వేణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలి

### - పల్లా శ్రీనివారావు



గాజువాక (విజయభాను న్యూస్): మహానాడు వేదిక తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటిం చిన మేనిఫెస్టో చూసి వైకాపా నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అమేనిఫెస్టోని విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని 86వ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 86వ వార్డ్ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమావేశం లో విశాఖ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానికంగా వైసిపి నేతలు చేస్తున్న అరాచకాలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేసి ప్రజా కోర్టులో నిలపాలని అన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు నాయుడే భరోస అని అన్నారు. ఈ కార్యక్రమంలో 86వ వార్డు టీడీపీ ఇంఛార్జి సూర్యనారాయణ, 86 వ వార్డ్ అధ్యక్షులు మాడిస కనకరాజు, ప్రధాన కార్యదర్శ వేగుంట శ్రీనివాసరావు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## అందరిలో మనమూ ఉంటాం

మనం బతకటానికి ఏవేవీ ముఖ్యమైన అవసరమో - అవన్నీ ప్రకృతిలో ఉచితంగా, ధారాళంగా లభిస్తాయి. యథేచ్ఛగా వాడేస్తూ, వాటి ప్రాధాన్యాన్ని మనం అంతగా గుర్తించం. ఏవేవీ మనకు అంతగా అవసరం కాదో వాటి గురించి ఎక్కువ తాపత్రయపడతాం, ఈ అవగాహనలో ఉన్న లోపం కారణంగానే ప్రకృతిని మనం సరిగ్గా పట్టించుకోవటం లేదు. ఆధునిక జీవితం మొదలైన దగ్గర నుంచి ఈ అగాధం మరింత పెరిగింది. అర్థం చేసుకోవటానికి ఆలస్యమైనకొద్దీ అది ప్రమాదకరంగా పరిణమిస్తోంది. కాలగతులు మారిపోతున్నాయి. తీవ్రమైన ఎండలు.. భయంకరమైన చలిగాలులు వెంటాడుతున్నాయి. మంచుతుపాన్లు ముంచుకొస్తున్నాయి. ధ్రువప్రాంతాలు కరిగిపోతున్నాయి. సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి. ఊహించని ఉత్పాతాలు ఆకస్మికంగా తలెత్తుతున్నాయి. గుర్తించేలోపునే విలయ విధ్వంసం సృష్టించి పోతున్నాయి.

ప్రకృతిలో మనిషికి ఉన్న బలం, తెలివీ మరే జీవికీ లేవు. యుక్తితో కూడిన శక్తి ముందు ఎంతటి మహా శక్తి అయినా తల వొంచాల్సిందే! ఐదారడుగుల మనిషి ముందు అలాగే వొంచింది ప్రకృతిలోని సమస్తం. ఎలా ఆడిస్తే అలా ఆడాయి జంతువులు. అధిరోహిస్తే అణగి ఉన్నాయి పర్వతాలు. తవ్వేకొద్దీ దారిచ్చాయి గనులూ, వనులూ. వెతికేకొద్దీ బతకనిచ్చాయి సముద్ర జలాలు. అన్వేషించే కొద్దీ అర్థమయ్యాయి ఆకాశ రహస్యాలు. పట్టణాలు, నగరాలు, మహా నగరాలు నిర్మితమయ్యాయి. నదుల మీద ఆనకట్టలు, పర్వతాల మధ్య ఇనప వంతెనలు, కొండల మధ్య కొంగొత్త నగరాలు, గమ్యాల మధ్య అతివేగ వాహనాలూ, క్షణక్షణ కాలంలోనే సమాచార విస్ఫోటాలు... విలసిల్లాయి, విస్తరించాయి. ఆధునిక జీవితం, అత్యద్భుత శాస్త్ర సాంకేతిక సామర్థ్యం ... అని అనుకుంటుండగానే- వెనక నుంచి ప్రమాద ఘంటికలు వినిపిస్తున్నాయి.

ఎండలు తీవ్రం...వానల పెడముఖం.. అకాల వరదల ఉధృతం.. సునామీల బీభత్సం... పెనుగాలుల భయానకం.. తాగునీరు కాలుష్యం.. సాగునీరూ విషతుల్యం.. రుతువులు గతి తప్పి.. రుతు ధర్మాలు వికటించి .. ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని దారుణ స్థితి! ఇలాంటి ప్రకృతి ప్రకోపాలు అనేకం చవిచూశాక- ఓసారి వెనక్కి తిరిగి చూస్తే- ఇదంతా మానవ స్వార్థం విచక్షణా రహితంగా ప్రకృతిపై సాగిస్తున్న అత్యాచారపు పర్యవసానం అని అర్థమవుతోంది. కార్పొరేట్ శక్తుల విపరీత లాభాల విజృంభణ ఫలితమని తెలుసొస్తోంది.

మన వెనకటి తరాల జనం ప్రకృతిని ఆరాధించారు. దానిని ఆధారంగా చేసుకున్నారు తప్ప అధ్వానంగా, అత్యాశాపూరితంగా వ్యవహరించలేదు. ఇప్పటికీ కొండల్లో నివసించే వారు అంతే జాగ్రత్తగా ఉంటారు. వంట చెరకుగా ఎండిన చెట్లనే నరుకుతారు. పచ్చని చెట్లను నరకటం తప్పుగా భావిస్తారు. లాభాలను సంపాదించే స్వార్థపరుల కన్ను అడవిపై పడినప్పటినుంచే - అటవీ విధ్వంసం ప్రారంభమైంది. ఏ దేశంలోనైనా ప్రకృతి సమతుల్యంగా ఉండాలంటే- అటవీప్రాంతం 33 శాతం ఉండాలి. మనదేశంలో ఇప్పుడు 21.54 శాతమే ఉంది. అత్యల్పంగా ఉన్నది గుజరాత్‌లో 7.5 శాతమైతే, హర్యానాలో 4 శాతమే! మన రాష్ట్రంలో అడవులు జాతీయ సగటు కన్నా తక్కువ (17.27 శాతం). ఈ లెక్కలను బట్టే మన బాధ్యత కూడా ఉంటుంది.

దాదాపు 400 ఏళ్ల క్రితం అమెరికా, యూరప్ దేశాల్లో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైంది. ఈ భూమిని కాలుష్యమయం చేయటంలో, కర్బన ఉద్గారాలతో పర్యావరణానికి హాని చేయడంలో వారి పాత్ర అప్పటినుంచీ ఉంది. భూమ్మీద ఉష్ణోగ్రతలు ఇంతగా పెరగటంలో సంపన్న దేశాలదే పెద్ద పాత్ర. తరువాతి కాలంలో ఆ దేశాలు కాలుష్యాన్ని వెదజల్లే యంత్రాలను, వాటి పరిజ్ఞానాన్ని మన లాంటి తృతీయ ప్రపంచ దేశాలకు ఎగుమతి చేశాయి. తాము ఇప్పుడు తక్కువ కాలుష్యం సృష్టించే యంత్ర పరిజ్ఞానం వినియోగిస్తున్నాయి. అయినంత మాత్రాన ఇప్పటిదాకా సాగిన విధ్వంసానికి బాధ్యత వహించనంటే కుదురుతుందా? తొలినుంచీ ఎవరు ఎంత కారణమైతే అంత బాధ్యత వహించటం న్యాయం. అందుచేత పర్యావరణ పరిరక్షణకు ఎక్కువ నిధులు ఇవ్వాల్సిన బాధ్యత సంపన్న దేశాలదే!

దేశాలకు, ప్రాంతాలకు సరిహద్దులు ఉంటాయి. గాలికి, నీటికి, ప్రకృతికి ఏ హద్దులూ ఉండవు. ఎవరి ఊపిరికైనా ఒకటే గాలి. ఎవరి దాహానికైనా ఒకటే నీరు. ఇటువంటి అమూల్యమైన ప్రాణావసరాలను కాపాడుకోవటం మనందరి బాధ్యత. 'బతుకు - బతకనివ్వు' అంటుంది ప్రకృతి. దానిని పాటిస్తే- అందరూ బాగుంటారు. ఆ అందరిలో మనమూ ఉంటాం.

### నిషేధిత ప్లాస్టిక్ కలిగిన ఉన్న దుకాణాలకు అపరాధ రుసుము వసూలు

# ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో దాడులు




విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉన్న దుకాణాలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల ద్వారా అపరాధ రుసుం వసూలు చేశారు. పర్యావరణదినోత్సవాన్ని పురస్కరించుకొని ఇకో-వైజాగ్ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ప్లాస్టిక్ నిర్మూలన కొరకు వాహనాలతో పాటు ప్రత్యేక స్క్వాడ్ టీం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా నగర పరిధిలో ప్లాస్టిక్ అమ్మే దుకాణాలుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల దాడులు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ ను పట్టుకోవడంతోపాటు ఆయా దుకాణాదారుల నుండి సుమారు 50వేల రూపాయలు అపరాధ వసూలు చేసినట్లు, నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉన్న దుకాణాల నుండి మినిమం 2000 రూపాయలు అపరాధ రుసుం వసూలు చేయడం జరిగిందని అదనపు కమిషనర్ తెలిపారు. విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు జివిఎంసి కమిషనర్ ఎంతో ప్రయత్నిస్తున్నారని అదనపు కమిషనర్ తెలిపారు. నగర పరిధిలో చిన్న, పెద్ద దుకాణదారులు నిషేధిత ప్లాస్టిక్ అమ్మడం, వాడకం చేసినట్లయితే అపరాధ రుసుంతో పాటు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఆతిసార వ్యాధి పై అవగాహన కల్పించండి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ బి. మీనాక్షి

శ్రీకాకుళం : ఆతిసార వ్యాధి పై అవగాహన కల్పించండి అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ బి. మీనాక్షి అన్నారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల్లో ఆతిసార వ్యాధి నివారణ నిమిత్తం జూన్ 5 నుండి జూన్ 17 వరకు ఆతిసార వ్యాధి నివారణ పక్షోత్సవాలు శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించనున్నట్లు అందులో భాగంగా మంగళవారం కోటబొమ్మాళి పి.హెచ్.సి పర్యటించి వార్డులో ఉన్న పేషట్స్ ని పరిశీలించి చికిత్స జరుగుతున్న విధానం పై ఆరాతీశారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలకు, అంగన్వాడీ స్కూళ్లకు మరియు వైస్సార్ విలేజ్ క్లినిక్ లకు ఓఅర్ఎస్, జింక్ మాత్రలు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ పక్షోత్సవాల్లో తల్లులకు, కుటుంబ సభ్యులకు ఆతిసార వ్యాధి మీద అవగాహన కల్పించడం, చికిత్స విధానాలు పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. 5సం. వయస్సు లోపు పిల్లల్లో ఆతిసార లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆశా ను కానీ, ఏఎన్ఎం ను కానీ సంప్రదించి వారు సూచించిన విధంగా ఓఅర్ఎస్, జింక్ లను ఇవ్వాలన్నారు. ప్రతి పీహెచ్సిలో ఓఅర్ఎస్, జింక్ కార్నర్ లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలియచేసారు. ఆతిసార వ్యాధి వల్ల జరిగే మరణాలను గణనీయం గా తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు IDCF కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నాయని తెలిపారు. కాబట్టి ఆతిసార లక్షణాలు ఉన్న పిల్లలను తక్షణం ఈ కార్యక్రమం ద్వారా చికిత్స చేయించాలన్నారు. కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, అసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సాగుదారులకు రక్షణ కల్పించాలి

శ్రీకాకుళం, : తరతరాలుగా నారాయణపురం భూములను సాగు చేసుకుంటున్న భూ సాగుదారులకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి రక్షణ కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్‌పి జి.ఆర్ రాధికకు వినతిపత్రం అందించారు. ఎచ్చెర్ల మండలం చిలకపాలెంకు ఆనించి ఉన్న నారాయణపురం భూములను తరతరాలుగా దళితులు, బిసిలు సాగు చేస్తూ పశువుల పాకలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని చెప్పారు. రియల్ ఎస్టేట్ మాఫియా ఈనెల మూడో తేదీన రేగాన ఆదినారాయణ పశువుల పాకను బుల్డోజరుతో ధ్వంసం చేయడానికి ప్రయత్నించగా, అడ్డుకున్న రైతుపై దాడి చేశారని తెలిపారు. రైతుపై దౌర్జన్యం చేసిన పెత్తందారులకు మద్దతుగా పోలీసులు వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ రికార్డుల్లో 171 ఎకరాల భూమి చిలకపాలెంకు చెందిన ఎస్‌సి, బిసి రైతుల సాగులోనే ఉన్నట్లు రెవెన్యూ అడంగల్‌లో 2005 వరకు ఉందని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అడంగల్ నుంచి రైతుల పేర్లను తొలగించి రికార్డులను తారుమారు చేసి తమ పేర్లతో తప్పుడు పాస్ పుస్తకాలు సృష్టించారని చెప్పారు.

తరతరాలుగా రైతులు అనుభవిస్తున్న భూములను లాక్కోవడానికి తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వ యంత్రాంగం దౌర్జన్యకారులకు కొమ్ము కాయడం సరికాదన్నారు.

నారాయణపురం భూములు సాగు చేస్తున్న రైతులకు రక్షణ కల్పించి, సాగు హక్కులు కల్పించాలని కోరారు.

# కవి సమయం

## పరిశుభ్ర ధరిత్రి

ఆరోగ్యమే మహా భాగ్యం అన్నది ఆర్యోక్తి
బలవర్ధక ఆహారం చక్కని పరిసరాలు చల్లని గాలి ,
కల్మాష రహిత మనస్సు ఆరోగ్య హేతువు
శుచి శుభ్రత దైనందిన జీవితం లో అవసరాలు
పరిశుభ్రత నెలకొన్న చోట దైవత్వం వెల్లివిరుస్తుంది
మనసుకు పట్టిన మకిలి ,సంకుచితత్వం ప్రక్షళనతో
కాలుష్య రహిత సమాజం సాధ్యం
పరిశుభ్రమైన ఈల్లు లక్ష్మీదేవికి ఆవాసం
స్వచ్ఛత సాధనయే మన లక్ష్యం కావాలి
పంచ భూతాల్లో ఒకతైన ధరిత్రి
మన ఉనికికి ఆధారం
పవిత్ర భూమిని పరిషుద్ధం గా
తీర్చిదిద్దదమే మనందరి నైతిక బాధ్యత, కర్తవ్యం

కవిత రచన :
సి. ప్రతాప్

# పంచాంగం

చవితి రా. 1.15 ఉత్తరాషాఢ రా. 12.36
వ.ఉ. 9.33ల 11.03 వ.తె. 4.19ల

బుధవారం
07-06-2023

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. c **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. i **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. k **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. L **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు

## సంకీర్తన



**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# స్వర్ణ పతకం గ్రహీత అండిబోయిన లక్ష్మీ కు సత్కారం



గాజువాక (విజయభాను న్యూస్ ): ఇండియా రాజధాని ఢిల్లీలో జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి పోటీలలో యోగాలో స్వర్ణ పథకం సాధించిన ప్రముఖ న్యాయవాది, ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మిని ఏపీ ఈపీడీసీఎల్ సిజిఆర్ఎఫ్ కోర్టు జడ్జ్ బి.సత్య నారాయణ శాలువా కప్పి పుష్పగుచ్చంతో సత్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొని స్వర్ణ పథకం సాధించిన అండి బోయినలక్ష్మి ఇదివరకు కూడా ఎన్నో మెడల్స్ సాధించి డిస్ట్రిక్ట్, స్టేట్, నేషనల్ లెవెల్ లో రన్నింగ్ లోస్వర్ణ పథకాలు సాధించారన్నారు. అప్పట్లో గాజువాక బార్ నుండి సన్మానించడం జరిగిందన్నారు. ఇప్పుడు యోగాలో కూడా నేషనల్ లెవెల్ లో ఢిల్లీలో స్వర్ణ పథకం సాధించడం గొప్ప విషయం అని కొనియాడారు ఇంకా ఎన్నో మెడల్స్ సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో ఏపీ ఈపీడీసీఎల్/సి జి ఆర్ ఎఫ్ ఇండిపెండెంట్ మెంబర్ సురేంద్ర కుమార్ ,యాత శెట్టిబలిజ గౌడ ఈడిగ శ్రీశైన సంక్షేమ సంఘం అధ్య క్షులు అండీ బోయినఅప్పారావు, తోకాడ అప్పారావు,ఓడిబోయిన శంకర్రావు, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ సభ్యులకు తీరని అన్యాయం

## అర్జున్ రెడ్డి సామాజిక సేవకుడు



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. కొయ్యూరు మండలం, అప్పటి విశాఖపట్నం జిల్లా, నడింపాలెం సమీపంలో లంకవీధిలో స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో ఏళ్ళు గడిచినా... దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాం గంటందొర, గాం మల్లుదొర కుటుంబ సభ్యులకు ఆశ్రయం లేదు. ఆయా కుటుంబాలు గూడు, నీడ లేని దుర్భర పరిస్థితుల్లో జీవిస్తుంటే, రెవెన్యూ అధికారులు ఇళ్ళ పట్టాలు మంజూరు చేసినప్పటికీ, ఆగమేఘాల మీద వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మిలను, అధికారులను విగ్రహాన్ని ఆవిష్కరించొద్దని ప్రజా సంఘాలు, వివిధ గిరిజన సంఘాలు, అనేక సేవా సంఘాలు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నప్పటికీ స్వాతంత్ర్య సమర యోధుడు గాం గంటందొర విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం చేయాలను కోవడం యావత్ గిరిజన జాతికి అవ మానించడమే. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా... గాం కుటుంబ సభ్యులకు సత్కారాలు, సన్మానాలు తప్పితే, చేసిందేమీ లేదు. ఇది ప్రజాప్రతినిధుల, ప్రభుత్వ అధికారుల చేతకానితనానికి సిగ్గుచేటు. ఈ విగ్రహావిష్కరణ మూలంగా స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ సభ్యులకు ఎటువంటి మేలు చేకూర్చినట్టు? ఒరిగిందేంటి? అది కూడా ఒక స్వాతంత్ర్య సమర యోధుడు విగ్రహం ఆవిష్కరణ చేసి, ఇంకో స్వాతంత్ర్య సమర యోధుడు విగ్రహం ఆవిష్కరణ చేయకపోవడం సమర యోధులను తీవ్రంగా అవమానించడమే. విగ్రహాలు ఆవిష్కరించి, ఓట్ల కోసం పరోక్ష రాజకీయ లబ్ధి పొందడం ఎంత వరకు సమంజసం?ఇది కేవలం వైసిపి ప్రభుత్వంలో గిరిజన ప్రాంతంలో స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ సభ్యులకు చేస్తున్న అన్యాయం, అదే విధంగా రాజకీయ లబ్ధి కోసమే క్రూర, మూర?త్వపు నిర్ణయం.

ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు 11 మంది కుటుంబ సభ్యులకు గృహాలు నిర్మించి, తదుపరి మీరు ఎవరి విగ్రహమైనా ఆవిష్కరణ చేయండి. ఈ అలంకార ప్రయత్నాలు మానుకోవాలి. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అర్జున్ రెడ్డి డిమాండ్ చేశారు.

# బహిరంగ సభకు బిజెపి నాయకులు తరలి రావాలి

భీమునిపట్నం : విజయభాను న్యూస్ ఈనెల 11 న విశాఖ రైల్వే గ్రౌండ్ లో నిర్వహించనున్న బహిరంగ సభకు కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్ షా విచ్చేస్తున్న సందర్భంగా నాలుగవ డివిజన్ లో భారతీయ జనతాపార్టీ జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి భారీ సంఖ్యలో హాజరై అమిత్ షా కి స్వాగతం పలకాలని అన్నారు. తొమ్మిదేళ్ళ మోదీ పాలన విశిష్టతను తెలియజేయడానికి ఆయన వస్తున్నారనీ కాబట్టి ఇక్కడున్న స్థానిక భాజపా నాయకులు కార్యకర్తలు పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలకాలని సూచించారు. అలాగే గ్రామ పెద్దలను స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులనుకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితులుగా నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిన వెంకటరమణ, డివిజన్ నాయకులు కురందాసు చిట్టెమ్మ, సూరాడ అమ్మోరమ్మ, నల్లమ్మ, నర్సియమ్మ, ఊళ్ళ కొండబాబు, అచ్చోడు, దానయ్య, అప్పన్న, గరికిన నర్సింగ్ రావు, తాటిపూడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తగరపువలస 1,2 వార్డుల బిజెపి అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు,బిజెపి కిసాన్ మోర్చా విశాఖ జిల్లా అధ్యక్షులు పి.వి.వి ప్రసాదరావు పట్నాయక్,ఒబిసి మోర్చా జిల్లా కార్యదర్శి పంపాన శ్రీధర్,ప్రధాన కార్యదర్శి కవిత,వెంకటరెడ్డి,విజయం,నర్సుబాయి,ప్రసన్న,ధరణి, సుబ్రహ్మణ్యం,నీలిమ, వెంకటేశ్వరరావు, రాంబాబు,మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

# చిరు పిలుపుతో రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన




అక్కయ్యపాలెం, విజయభాను న్యూస్ : రైలు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితుల కోసం జిల్లా పరిషత్ వద్ద గల రెడ్ క్రాస్ సొసైటీలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి పిలుపు మేరకు విశాఖ నగరానికి చెందిన సిద్దార్థ్ రాయ్ చిత్రం ద్వారా హీరోగా ముందుకు రాబోతున్న యువ వర్ధమాన సినీ హీరో దీపక్ సరోజ్ ముందుకు వచ్చారు. బాల నటుడిగా ఎన్నో చిత్రాలు నటించిన దీపక్ సరోజ్ హీరోగా పలు చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. చిరంజీవి పై గల అభిమానంతో రెడ్ క్రాస్ సొసైటీ వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. భారీ ఎత్తున మెగా అభిమానులు శిబిరానికి హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పలువురు హాజరయ్యారు. దాతల నుండి రెడ్ క్రాస్ సొసైటీ వైద్య బృందం రక్తాన్ని సేకరించారు. ఒడిస్సా బాలాసోర్ వద్ద జరిగిన రైలు ప్రమాద బాధితులకు రక్తం దానం చేయాలని సినీ నటుడు కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి పిలుపునిచ్చారు.

చిరంజీవి పిలుపుతో వర్ధమాన సినీ హీరో దీపక్ సరోజ్ చొరవ చూపారు. ఫలితంగా రెడ్ క్రాస్ సొసైటీ వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధమాన హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ మెగా రక్తదాన శిబిరానికి భారీ సంఖ్యలో రక్తదాతలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మెగాస్టార్ చిరంజీవి పిలుపునందుకొని అభిమానులు తరలివచ్చి శిబిరంలో రక్తదానం చేశారన్నారు.

మెగా అభిమానుల నుండి ఊహించిన దాని కంటే గొప్ప స్పందన వచ్చిందన్నారు. ఎందరో రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చిన దాతలు అందరికీ సినీ హీరో దీపక్ సరోజ్ కృతజ్ఞతలు తెలిపారు. అభిమానులు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడితే ఆ హీరోకి ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 270 మంది రక్త దానం చేసినట్టు పేర్కొన్నారు.

సిద్ధార్థ రాయ్ చిత్రం ద్వారా హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధమాన హీరో దీపక్ సరోజ్ తో పాటు మెగా అభిమానులు చిరంజీవి ఫాన్స్ అసోసియేషన్ నేతలు యెల్లజి రావు, కొయిరాలా శ్రీనివాస్ రావు,నరసింగరావు, సందీప్ ,శశికళ, సంధ్య, వైదేహి, ప్రవీణ్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శివ నాగేంద్ర రెడ్డి, సెక్రటరీ రవి కుమార్, ఎస్ కె ఎల్ రావు , మెడికల్ ఆఫీసర్ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ ఎంవీవీ నుంచి హిల్ క్రిస్ట్ బంగ్లాను రక్షించండి!



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరం నడిబొడ్డు సిరిపురం జంక్షన్లో వున్న సిబిసిఎన్సి వారి హిల్ క్రిస్ట్ బంగ్లాను దురాక్రమణ దారుల నుంచి రక్షించాలని సిబిసిఎన్సి ఆస్తుల పరిరక్షణ సమితి కన్వీనర్ సంఘమిత్ర డాక్టర్ ఆర్.ఎస్.జాన్ డిమాండ్ చేశారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సిబిసిఎన్సి ఆస్తులను పరిరక్షిం చాలనే నినాదంతో ఆ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీబీఐ సి ఎన్ సి ఆస్తుల పరిరక్షణ కమిటీ నాయకులు ఫాల్గొని తమ సంస్థ ఆస్తులను ప్రభుత్వం పరిరక్షించాలని ముక్త కంఠంతో నినదించారు. 1874వ సంవత్సరం మార్చి 12వ తేదీన ఆవిర్భవించిన సీబీఎం సంస్థ క్రమేపీ ప్రజాభిమానం చూరగొం దన్నారు. ఈ సంస్థకు గల ఆస్తులను 1975వ సంవత్సరం మద్రాస్ హై కోర్టు తీర్పు ద్వారా సి బి సి ఎన్ సి ట్రస్ట్ అసోసియేషన్ వారికి బదలా యించా రన్నారు. 1979వ సంవ త్సరంలో తమ సంస్థ సభ్యుల మధ్య ఏర్పడిన భేదాభిప్రాయాల తరువాత బాప్టిస్టులు, బాప్టిస్టేతరులు గా విడిపోయి సిబిసిఎన్సి ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్నా రన్నారు. ఈ సంవత్సరం మార్చ్ 26వ తేదీన విశాఖపట్నం ఎంపి ఎంవివి డెవలపర్ ఎం.వి.వి. సత్యన్నారాయణ సిరిపురం జంక్షన్ వద్ద నున్న సిబిసిఎన్సి వారి స్థలంలో వున్న హిల్ క్రిస్ట్ బంగ్లా స్థానంలో ఎం వి.వి పీక్స్ నిర్మాణం కోసం భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. దీనికి సంబంధించిన ఓఎస్ 18/2009 డిక్రీ నందు టైటిల్ రైట్ ఎవరికీ దఖలు పరచలేదన్నారు. అపీలు నంబర్ 132/2017 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు స్టేటస్ కో వుత్తర్వులు ద్వారా త్యాగ రాజ రత్నాకర్ హెగ్డే కొనసాగుతున్నా రన్నారు. కానీ దీనికి సంబంధించిన టైటిల్ సిబిసిఎన్సి కి మాత్రమే కలదన్నారు. 2003వ సంవత్సరం జనవరి 24వ తేదీన కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ వ్రాసిన లెటర్ నంబర్ 3010/2002 ప్రకారం 1990వ సంవత్సరం తరువాత సిబిసిఎన్సిలో గల ఏ కమిటీ కూడా గుర్తించ బడలేదన్నారు. ఈ సమస్యలన్నింటినీ గమనించి జిల్లా కలెక్టర్, జీవిఎంసి కమిషనర్, పోలీస్ కమిషనర్ తమ సంస్థ ఆస్తుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎం.ఏ.పాల్, రంజిత్ ఒఫిర్, శ్యాం పాల్, జి.విజయరాజు, డాక్టర్ గెరా హనొక్, కే.మార్టిన్ తదితరులు హాజరై తమ నిరసన తెలిపారు.

# అన్నవరం గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న

## విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు



భీమునిపట్నం, విజయ భాను న్యూస్ : మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు భీమిలి మండలం అన్నవరం గ్రామ దేవత శ్రీ పోల మాంబ అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా అన్నవరం గ్రామంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి చిక్కాల విజయ బాబు, అన్నవరం మాజీ సర్పంచ్ లక్ష్మణరావు, భీమిలి మండల పార్టీ ప్రెసిడెంట్ డి ఏ ఎన్ రాజు, , టి డీ పి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, యరబాల అనీల్ ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ పాసి నర్సింగ్ రావు, పాసి త్రినాధరావు, సిద్ధార్థ వర్మ, అప్పలరాజు, ఎల్లాజీ , గజ్జి రాజు, 1వ వార్డు ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబు, నరవ రామారావు, దేవుళ్ళు, సదా, చంటి, జాకబ్, హరి గ్రామ ప్రజలు మరియు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 29వ వార్డు వాలంటీర్లకు సేవా మిత్రా పురస్కారాలతో సత్కారం

## – ముఖ్య అతిథులుగా పాల్గొన్న పురికిటి నారాయణరావు – జోనల్ 4 కమిషనర్



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : స్థానిక 29వ వార్డులో 6 సచివాలయాలకు సంబంధించి సుమారు 70 మందికి పైగా వాలంటీర్లకు సేవ వజ్రా సేవ రత్న సేవా మిత్రా పురస్కారాలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి వార్డ్ కార్పొరేటర్ పురికిటి నారాయణరావు మరియు జోనల్ 4 కమిషనర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ మాట్లాడితు దేశంలోనే మొట్టమొదటిసారిగా వాలంటీర్ వ్యవస్థ అమల్లోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని తెలియజేశారు ఈ యొక్క వ్యవస్థ చూసి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ వ్యవస్థను ప్రవేశపెట్టే దిశగా అడుగులు వేస్తున్నారని తెలియజేశారు ప్రతి ఇంటికి వాలంటీర్ మమేకమై ప్రజలకు వచ్చిన ప్రతి పథకాన్ని నేరుగా వారి గుమ్మానికి తీసుకువెళ్లిన ఘనత వాలంటరీ కి చెందుతుందని తెలియజేశారు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు నిన్న మొన్నటి వరకు జగన్మోహన్ రెడ్డి గారు పెట్టిన సంక్షేమ పథకాలు నీటి మీద బుడగ లాంటిదని ఎద్దేవా చేసి మొన్న మహానాడులో జగన్మోహన్ రెడ్డి గారు పెట్టిన సంక్షేమ పథకాలనే కాపీ చేసి మళ్లీ ప్రజలకు చెప్తున్నారు కానీ ఇటువంటి మాయమాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎందుకంటే గడిచిన నాలుగు సంవత్సరాలు కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ఇంటికి చేరిందని ఇటువంటి ముఖ్యమంత్రి 30 ఏళ్ల పాటు అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటు న్నారని తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జోనల్ 4 కమిషనర్ మాట్లాడుతూ సచివాల వ్యవస్థలో వాలంటీర్ ముఖ్య భాగంగా తయారయ్యి పథకాలు నేరుగా ఇంటికి తీసుకువెళ్లే దిశలో చాలా బాగా పనిచేస్తున్నారని అభినందించారు ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది ఆర్పీలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీపీసి సింహాద్రి హెచ్ఓపికు ఘనసత్కారం



పరవాడ (విజయభాను న్యూస్) : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో సోమవారం నిర్వహించిన గో గ్రీన్, బ్రీత్ క్లీన్ కార్యక్రమంలో సింహాద్రి హెచ్వోపి సంజయ్ కుమార్ సిన్హాను ఘనంగా సత్కరించారు. హరితహారంలో ఎన్టీపీసి సింహాద్రి అందించిన సహకారానికి గాను జిల్లా కలెక్టర్ డా.మల్లికార్జున చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. ముఖ్యంగా ఆలివ్ రిడ్లీ తాబేళ్లు మరియు అనంతగిరిలో కమ్యూనిటీ బేస్డ్ ఇకో టూరిజం ప్రాజెక్ట్ యొక్క సస్టైనబుల్ డెవలప్మెంట్ రంగాలలో చేసిన కృషికి ఆయనకు ఈ సత్కారం లభించింది.ఈ సందర్భంగా జరిగిన చర్చా కార్యక్రమంలో హెచ్వోపి సింహాద్రి పాల్గొన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ చార్లీ 777 మరియు డ్రామా జూనియర్స్ సీజన్ 6 ప్రారంభం,

## జూన్ 11న మీ జీ తెలుగులో!

అక్కయ్యపాలెం : తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఫన్ అండ్ ఎమోషనల్ డ్రామా చార్లీ 777ని వరల్డ్ ప్రీమియర్ గా ఈ ఆదివారం అందిస్తోంది. అలాగే చిన్న పిల్లల్లోని టాలెంటిని ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు చూపే సక్సెస్ఫుల్ రియాలిటీ షో డ్రామా జూనియర్స్ తదుపరి సీజన్తో మీ ముందుకు రానుంది. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖ నటీనటులు జయప్రద, బాబు మోహన్ మరియు శ్రీదేవి విజయ్కుమార్ ఈ షోకు జడ్జిలుగా వ్యహరించనున్నారు. తెలుగు టెలివిజన్ చరిత్రలో సీనియర్ హీరోయిన్ జయప్రద మొదటిసారి డ్రామా జూనియర్స్ సీజన్ 6తో బుల్లితెరపై కనిపించి ప్రేక్షకులను అలరించనున్నారు. చార్లీ 777 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మరియు డ్రామా జూనియర్స్ సీజన్ 6, జూన్ 11న ప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీ తెలుగులో మాత్రమే.

ప్రేక్షకుల హృదయాన్ని తాకిన చార్లీ 777 సినిమా మీ సాయంత్రాన్ని మరింత వినోదంగా మారుస్తుంది. ఓ రోడ్డు. ప్రమాదంలో తన కుటుంబం మొత్తాన్ని కోల్పోయి ఒంటరిగా మిగిలిపోయిన ధర్మ జీవితం నిరాశ, నిస్పృహలతో సాగుతూ ఉంటుంది. తన గురించి పట్టించుకునే వాళ్లుగానీ, పలకరించే వాళ్లుగానీ ఎవరూ ఉండరు. అలాంటి ధర్మ జీవితంలోకి అనుకోకుండా వచ్చి చేరుతుంది చార్లీ(లాబ్రడార్ బ్రీడ్ కుక్క). అప్పటివరకు ఎలాంటి ఫీలింగ్స్ లేకుండా బతికిన ధర్మకు జీవితంపై ఆశ, సంతోషం కలుగుతుంది. సరదాగా సాగుతున్న వారి జీవితంలో అనుకోని ఘటన. ఆ తర్వాత ఏం జరిగింది?, చార్లీ కోసం ధర్మ ఏం చేశాడు?.. అనేది తెలుసు కోవాలంటే జూన్ 11న జీ తెలుగులో సాయంత్రం 5 గంటలకు ప్రసారమయ్యే చార్లీ 777 తప్పక చూడండి. ఈ సినిమాలో ధర్మగా రక్షిత్ శెట్టి నటించగా, సంగీత శృంగేరి, రాజ్ బి.శెట్టి, డానిష్ సైత్, బాబీ సింహా మరియు అనిరుధ్ రాయ్ సహాయక పాత్రల్లో నటించారు.

ఇక, సంవత్సరాల నుంచి అందరి హృదయాలను గెలుచుకున్న డ్రామా జూనియర్స్ విజయవంతంగా 5 సీజన్ లను పూర్తి చేసుకుని 6వ సీజన్తో మరోసారి ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమైంది. తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్లోని పిల్లల్లో దాగున్న నటనా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశ్యంతో కొత్త సీజన్ని ప్రారంభిస్తోంది. ఈ షో ను ఎవర్గ్రీన్ ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్ మాచిరాజు హోస్ట్ చేయనున్నారు. పిల్లల టైమింగ్ తోడైతే ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వడం ఖాయం.. స్కిట్లకీ, ప్రదీప్ కామెడీ పంచులు,

ప్రతిభ గల చిన్నారులను మరింత ప్రోత్సహించి వారిని ఆశీర్వదించేందుకు తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని ప్రముఖ నటులు జయప్రద, బాబు మోహన్ మరియు శ్రీదేవి విజయ్కుమార్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేసిన సీనియర్ హీరోయిన్ జయప్రద జీ తెలుగు డ్రామా జూనియర్స్లో మొదటిసారి బుల్లితెర ప్రేక్షకులను పలకరించనున్నారు. ప్రముఖ హాస్యనటుడు బాబు మోహన్ ఆశీస్సులు, అందాల నటి శ్రీదేవి సలహాలు పిల్లలకు మరింత ఉత్సాహాన్ని అందించనున్నాయి. మరి జీ తెలుగు అందిస్తున్న ఈ వినోదాన్ని మీరూ తప్పక ఆస్వాదించండి.

# నాడు నేడు పనులు పూర్తి చేయాలి

## కుమార్, అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి మండలము లో కొత్తూరు పంచాయతీ లోగల "నాడు-నేడు" సంబంధించిన కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం కొత్తూరు మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తూరు పాఠశాలలను అనంత గిరి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కుమార్ కొత్తూరు కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం నకు నాలుగు అదనపు పాఠశాల తరగతుల భవనములు మంజూరు కాబడినవి. ఈ నాలుగు తరగతుల గదులు నిర్మాణ దశలో ఉన్నవి. జూన్ 12 వ తేదీ లోపుగా పూర్తి చేయవలసినదిగా సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ నకు ఆదేశించారు. కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సంబందించిన మరుగు దొడ్లు మరమత్తులు, త్రాగు నీరు వంట గది మరమత్తులు పాఠశాల కు సంబంధించిన విద్యుత్ సౌకర్యం కూడా పాఠశాల లు తెరుచు లోపుగా పూర్తి చేయ వలసినదిగా సంబందిత ప్రధాన ఉపా ధ్యాయులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు కోరియున్నారు,

# ప్లాస్టిక్ ను పూర్తిగా ఆపేసి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి

## ఈసీడి డిపార్ట్మెంట్ డిజీఎం ఎస్.బాలాజీ




భీమునిపట్నం : విజయభాను న్యూస్ : వరల్డ్ ఎన్విరాన్మెంట్ డేను పురస్కరించుకొని మండలంలోని చిప్పాడు గ్రామంలో ఉన్న దివీస్ యాజమాన్యం అన్నవరం జంక్షన్ మరియు తూడెం రోడ్ మధ్యలో గల ప్లాస్టిక్ వర్షాలను సేకరించే కార్యక్రమం చేపట్టారు అంతే కాకుండా చుట్టు ప్రక్కల ప్రజలకు మరియు దుకాణదారులకు అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ ను పూర్తిగా ఆపేసి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈసీడి డిపార్ట్మెంట్ డి జీఎం ఎస్ బాలాజీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా దివిస్ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారవేయ వద్దని ప్లాస్టిక్ ఉపయోగించవద్దని సూచించారు ఈసీడి డిపార్ట్మెంట్ మేనేజర్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో దివిస్ సంస్థ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. దివిస్ జీఎం వైఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ సేకరించిన వ్యర్థాలను రీసైకిలింగ్ వేస్ట్ మేనేజ్మెంట్ యార్డుకు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్ దివిస్ ప్రతినిధులు పి శేఖర్ బాబు వెంకట్ రెడ్డి లక్ష్మణరావు పైడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లను స్థానిక అధికార పార్టీ తొలగించడం విచారకరం

## తెలుగుదేశం పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి వరుపుల సత్యప్రభ



అన్నవరం (విజయభాను న్యూస్) : అన్నవరం లో గత 30 సంవత్సరాలనుండి పంపా వంతెన దగ్గరలో నివాసం ఉంటున్న ఇళ్లను స్థానిక అధికార పార్టీ తొలగించడం పట్ల తెలుగుదేశం పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి వరుపుల సత్యప్రభ విచారం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా బాధితులు సత్యప్రభ తో వారి గోడును వెళ్ళబుచ్చారు, మేము ఇళ్లను తొలగించడానికి 6 నెలలు సమయాన్ని అడిగామని అయినా మాకు సమయం ఇవ్వకుండా ఎలా ఉన్న వాళ్ళను నిర్ద్యక్ష్యానంగా తొలగించి మమ్మల్ని వీధి పాలు చేసారని బాధితులు వాపోయారు ఈ ప్రభుత్వం లో పేదలకు న్యాయం జరుగుటలేదని కన్నీరు పెట్టుకున్నారు, అన్నవరం గ్రామస్తులకు ఎక్కడో అటవీ ప్రాంతమైన తాళ్లపాలెం, మండపం లో ఇల్లు కేటాయించారాని అక్కడ ఒక్కరూ కుడా నిర్మాణం చేపట్టలేదని అక్కడ విధ్యుత్, నీరు కనీస సదుపాయాలు లేకుండా అక్కడకు వెళ్ళమని బలవంతం చేస్తున్నారని బాధితులు తెలియజేశారు.

ఇంచార్జి సత్యప్రభ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడం తథ్యమని వచ్చిన వెంటనే మీకు మీ గ్రామం లోనే ఇళ్ల సదుపాయం కల్పిస్తానని తెలియజేసారు ఈ కార్యక్రమం లో ఆమెతో పాటు స్థానిక నాయకులు కాకినాడ జిల్లా పార్టీ కార్యదర్శి సరమర్ల మధుబాబు, అన్నవరం మాజీ సర్పంచ్ మెరపల నర్సయ్య, బండారు సురేష్, కదుపుకట్ల కృష్ణ, మండల పార్టీ నాయకులు వెన్న శివ, పర్వత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానించిన బీజేపీ నేతలు



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్. పాడేరు : భారతీయ జనతా పార్టీ 9 ఏళ్ల పాలన పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అసెంబ్లీ నేతలను బీజేపీ జాతీయ రాష్ట్ర ఆదేశాల మేరకు జిల్లా 9 ఏళ్ల ప్రముఖ్ సల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో డి. గొందురు ఆలయం వద్ద పాడేరు మండలలోగల సీనియర్ నేతలును కురుసా రాజారావు ను,శతక దేవయ్య ను,శతక అప్పన్న ను, దూరు గంగాధర్ ను, మునగపాక రమణ ను, కాకర చిన్నయ్య ను తదితరులు ను బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక ,పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కుడా కృష్ణారావు బీజేపీ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రాహీతలు కురుసా రాజారావు మాట్లాడుతూ బీజేపీలో కార్యకర్తలు ద్వారా నే నేడు 9 ఏళ్ళు పాలన లో ఉందని 2 సీట్లు నుండి 300 సీట్లు పైబడి నేడు బీజేపీ ఎదిగిందని ప్రపంచంలో అత్యధిక కార్యకర్తలు గల పార్టీ అని మరిన్ని విజయాలు బీజేపీ రానున్న ఎన్నికల్లో తప్పక విజయం సాధించింది తీరుతుంది అని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో డి.గొందురు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్..పాడేరు.. : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్న ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతున్నామని పాడేరు శాసనసభ్యులుకొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం కోరాపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని లోకిటుముల, కిటుముల,తగ్గిమెట్ట,పాలకొండ, కోరాపల్లి -2,అరగడపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 242 గడపలను శాసన సభ్యులు సందర్శించడం జరిగింది. ఆయా గడపలలో ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలు పొందడంలో పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. అర్హత ఉండి కూడా ఇప్పటికీ సంక్షేమ పథకాల పొందిన వారు ఉంటే గ్రామ సచివాలయంలో సంప్రదించి సంక్షేమ పథకాల పొందాలని సూచించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ గ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తాము ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడిందని, ఈ సందర్భంగా గిరిజనులందరి తరపున సీఎం గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రౌండ్ లెవెల్ లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై పూర్తి అవగాహన వస్తుందని ప్రతి సమస్య పరిష్కారానికి మార్గాలు అన్వేషించేలా ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తమకు దిశానిర్దేశం చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి దిశానిర్దేశం ద్వారానే నేడు ప్రజలు తమకు తెలియజేస్తున్నటువంటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపగలుగుతున్నామని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన గ్రామ సచివాలయాలకు అందించే రూ.40 లక్షలతో ఆయా గ్రామాలలో సమస్యల పరిష్కారానికి వెచ్చిస్తున్నామని తెలిపారు. ముందుగా తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. మిగిలిన సమస్యలకు కూడా వీటి తర్వాత పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మసాడి రాజులమ్మ, స్థానిక ఎంపీటీసీ అంగనైని నానాజీ, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, సీదరి కొండబాబు, కే కోడాపల్లి సర్పంచ్ వెంకటరమణ, లవ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, సింగర్బ సర్పంచ్ మసాడి గంగరాజు, సింగర్బ ఎంపిటిసి పాంగి చిట్టిబాబు, వంజరి సర్పంచ్ వంతల శివ, సింగర్బ కన్వీనర్ వండ్లపు సూర్య ప్రకాష్ నాయుడు, సీనియర్ నాయకులు వంతల కృష్ణారావు, మసాడి పెద్ద బాలన్న, జర్ర కొండబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విమర్శకులకు వివరణ ఇచ్చిన పూర్ణ



పరవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ఏదైతే ఎన్నికల్లో సంక్షేమ పథకాలు హామీ ఇచ్చారో ఆ ఎన్నికల హామీలన్నీ కూడా అధికారం వచ్చిన మొదటి రోజు నుంచి ఎక్కడ అవినీతికి చోటులేకుండా అమలకు శ్రీకారం చుట్టారని వాటిలో నవరత్నాల్లో భాగమైన అమ్మ ఒడి, పెన్షన్, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు, ఆసరా, చేయూత, విద్యార్థులకు విద్యాదేవన, ఫీజు రీయింబర్స్మెంట్, మొదలైన ప్రతి ఒక్క హామీని నేరుగా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని ఈరోజు అగనంపూడి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూర్ణ అన్నారు. ఒక్క సంక్షేమమే కాకుండా అభివృద్ధిలో భాగంగా విద్యను, వైద్యాన్ని ఉచితంగా రాష్ట్ర ప్రజల అందించాలనే ధ్యేయంగా నాడు-నేడు ద్వారా, ప్రభుత్వ పాఠశాలను, ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేటర్ స్థాయి దీటుగా అభివృద్ధి చేయడం జరిగింది.అదేవిధంగా పంచాయతీలోని, మున్సిపాలిటీలోని, కార్పొరేషన్ లో ఉన్న రోడ్లు కాలువలను 80 శాతం పూర్తి చేయడం జరిగింది.ఇవే కాకుండా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతను కొనసాగిస్తూ 2014- 2015 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లోటును గత ప్రభుత్వం, ఎంతో అనుభవం ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సాధించలేనిది సుమారు 10,450 కోట్ల రూపాయలను ఎన్ని విమర్శలు వచ్చినా మన రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు రాబట్టడం జరిగింది, అలాగే ఈరోజు పోలవరం ప్రాజెక్టు నిధులు తొలి దశకు గాను సుమారు 12911 కోట్లు రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేలా కృషి చేయడం జరిగింది.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు స్వప్రయోజనాల కన్నా రాష్ట్ర ప్రయోజనాల ముఖ్యంగా భావిస్తూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పరిపాలన సాగించడం విమర్శకులు విమర్శలే కాకుండా ఇవన్నీ జరిగాయా లేదా అన్నది గమనించాలని, అలాగే నిన్న సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులను 2014 వరకు ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారందరిని రెగ్యులరైజ్ చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం త్వరలోనే దానిపై జీవో కూడా ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డి చెప్పడం,విమర్శకులు గమనించాలి. అలాగే అధికారంలోకి వచ్చిన సంవత్సరం రోజుల నుంచి కరోనా మహమ్మారి వల్ల ప్రపంచమంతా ఆర్థికంగా అతలాకుతలమైన మన రాష్ట్ర పేద ప్రజలకు ఆర్థికపరమైన ఇబ్బందులు లేకుండా ముందు చూపుతో సంక్షేమంతో అండగా ఉన్నది నిజం కాదా! అలాగే ఉద్యోగులకు కూడా అన్ని రకాలుగా న్యాయం చేయాలని ఆ దిశగా అడుగులు వేస్తున్నది నిజం కాదా! ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మన రాష్ట్ర జిడిపి రేటు వృద్ధి చెందిందా లేదా అని విమర్శకులు ఒక్కసారి గమనించాలని కోరుచున్నాను. మరి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ఇస్తుంటే మరి ఇదే ప్రతిపక్షాలు మన అనుభవం ఉన్న 40 ఇయర్స్ ఇండస్ట్రీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీలంక, వెనిజులా, అప్పుల పాలు అయిపోతుందని ఎక్కడపడితే అక్కడ ఊదర గొట్టారే, మరి చంద్రబాబు గారు అమ్మకి వందనం అని చెప్పి ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి 15000 చొప్పున,మరియు 18 నుండి 59 సంవత్సరాల ఉన్న మహిళలు కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి 1500 చొప్పున నిరుద్యోగ భృతి ఉద్యోగం వచ్చేవరకు ఇస్తాను అనడం, రైతులకు 20,000 ఇస్తాననడం, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఫ్రీగా ఇస్తాననడం, ఇలా సాధ్యం కాని హామీలు ఇస్తే అప్పుడు మన రాష్టం సింగపూర్ జపాన్ చైనా అమెరికా అవుతుందా అని అని విమర్శకులు ప్రతిపక్షాలు ప్రజలకు సమాధానం చెప్పాలి అని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్గా అడుగుతున్నాను.అందుకే రాష్ట్ర ప్రజలు గతంలో చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన హామీలు 80 వేల కోట్ల రైతు రుణమాఫీ సుమారు పద్నాలుగు వేల కోట్ల చిల్లర డ్వాక్రా మహిళలకు రుణమాఫీ ఏ విధంగా చేశారు గమనించారు. అందుకే జగన్మోహన్ రెడ్డి హామీకి మోసపూరిత హామీలకు వ్యత్యాసం గమనిస్తున్నారు కాబట్టే ఎంతమంది కలిసినా జగన్మోహన్ రెడ్డి మాటకు విలువ ఇస్తూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో "నమ్మకం అంటే జగన్- భవిష్యత్తు జగన్ దే"అని ప్రజలు విశ్వాసంతో ఉన్నారని,పేదల సంక్షేమ అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి రాష్టంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉంటేనే ఇవన్నీ సాధ్యమని ప్రజలు తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని పూర్ణ అన్నారు.

# 'కంగువ' తాజా షెడ్యూల్



సూర్య ప్రస్తుతం నటిస్తున్న సినిమా 'కంగువ'. శివ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా పీరియాడిక్ వార్ యాక్షన్ డ్రామాగా రానుంది. పది భాషల్లో, 2డి-3డి వెర్షన్స్‌లో, ఐమాక్స్ ఫార్మాట్‌లో రిలీజ్ కానుంది. 2024 వేసవిలో రిలీజ్ కానున్న ఈ మూవీ టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ పోస్టర్ ఇటీవలే బయటికి వచ్చాయి. తాజాగా కంగువ లేటెస్ట్ షెడ్యూల్ జూన్ 20న ఇవిపి ఫిల్మ్ సిటీలో జరగనుందని సమాచారం. ఎనిమిది రోజుల పాటు జరగనున్న ఈ షెడ్యూల్‌లో ఒక భారీ యాక్షన్ ఎపిసోడ్‌ని షూట్ చెయ్యనున్నారు.

## సెప్టెంబర్ 15న 'టిల్లు స్క్వేర్' విడుదల




స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా 'టిల్లు స్క్వేర్' అనే చిత్రాన్ని నిర్మతలు నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న విషయం తెలిసిదే. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 'డీజే టిల్లు' చిత్రంతో ఘన విజయాన్ని అందుకున్న సిద్ధు, అదే పేరుతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. ఇప్పుడు ఈ యువనటుడు 'డీజే టిల్లు' సీక్వెల్ 'టిల్లు స్క్వేర్'తో వస్తున్నారు. ఈసారి రెట్టింపు వినోదాన్ని పంచడానికి స్టార్ నటి అనుపమ పరమేశ్వరన్ తోడయ్యారు. ఈ సినిమాని 2023, సెప్టెంబర్ 15న విడుదల చేస్తున్నట్లు ఈరోజు ప్రకటించిన చిత్ర బందం, సిద్ధు-అనుపమ పరమేశ్వరన్ ల రొమాంటిక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రానికి రామ్ మిరియాల, శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిస్తుండగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో 'మావీరన్'



హీరో శివ కార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం ' మావీరన్'. తెలుగులో మహావీరుడు టైటిల్‌తో వస్తోన్న ఈ చిత్రానికి మడొన్నే అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్‌లో దర్శకుడు శంకర్ కూతురు అదితి శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఫుల్ బిజీగా ఉన్నట్లు మేకర్స్ ప్రకటించారు. జులై 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాలో కమెడియన్ సునీల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని శాంతి టాకీస్ బ్యానర్‌పై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి భరత్ శంకర్ సంగీతం అందిస్తున్నాడు.

# ప్రముఖ సీనియర్ నటి సులోచన లట్కర్ కన్నుమూత



బాలీవుడ్ అనేక సినిమాల్లో తల్లి పాత్రలో మెప్పించిన ప్రముఖ సీనియర్ నటి సులోచన లట్కర్ (94) కన్నుమూశారు. గత మార్చిలో ఆమె ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్చారు. ఆమె చికిత్సకు అయ్యే ఖర్చులన్నీ భరిస్తానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే హామీ ఇవ్వడంతో పాటు తక్షణ చికిత్స కోసం ఆసుపత్రికి ముఖ్యమంత్రి నిధి నుంచి రూ.3 లక్షలు కూడా ఇచ్చారు. అప్పట్లో డిశ్చార్జి అవ్వగా.. తాజాగా అనారోగ్య కారణాలతో ముంబయి దాదర్‌లోని సుశ్రుసా ఆసుపత్రిలో ఆమె చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. సులోచన లట్కర్‌కు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మరణం పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

1928లో జులై 30న కర్ణాటకలోని ఖడక్లాత్‌లో జన్మించిన సులోచన 1946లో సినీ రంగ ప్రవేశం చేశారు. తొలుత మరాఠీ సినిమాల ద్వారా సినీ ప్రపంచానికి పరిచయమయ్యారు. ఆ తర్వాత హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. మరాఠీలో 50, హిందీలో 250 సినిమాలు చేశారు. అబ్ దిల్లీ దుర్ నహిన్, సుజాత, ఆయే దిన్ బహార్ కే, దిల్ దేకే దేఖో, ఆషా, మజ్బూర్, నై రోష్ని, ఆయా మిలన్ కి బేలా, గోరా ఔర్ కాలా, దేవర్, బాందిని వంటి చిత్రాలలో ఆమె కనిపించారు.

శ్రీ 420, నాగిన్, అబ్ దిల్లీ దుర్ నహిన్ మరియు మిస్టర్ అండ్ మిసెస్ వంటి చిత్రాల్లో మెప్పించారు. సునీల్ దత్, దేవానంద్, రాజేష్ ఖన్నాలకు తల్లి పాత్రలు చేయడం అంటే ఇష్టమని లట్కర్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

సినీ ప్రపంచానికి లట్కర్ చేసిన సేవలకు గానూ 1999లో పద్మశ్రీ అవార్డు లభించింది. ఆ తర్వాత 2004లో ఫిలింఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు. ఇది చలనచిత్ర రంగంలో ఆమె స్థాయిని మరింత పెంచింది.

## నాకొక యుద్ధం లాంటి చిత్రమిది



"అన్ని రకాల వాణిజ్యాంశాలున్న చిత్రం 'టక్కర్'. మంచి స్కేల్‌లో తీసిన యాక్షన్ ఫిల్మ్‌లా ఉంటుంది. దీంట్లో ఓ న్యూఏజ్ ప్రేమకథను ఎంతో చక్కగా ఇమిడ్చారు. తప్పకుండా ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది" అన్నారు సిద్ధార్థ్. ఆయన హీరోగా కార్తీక్ జి.క్రిష్ తెరకెక్కించిన చిత్రమే 'టక్కర్'. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. దివ్యాంశ కౌశిక్ కథానాయిక. ఈ సినిమా ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో ఇటీవల విడుదల ముందస్తు వేడుక నిర్వహించారు. దర్శకులు బొమ్మరిల్లు భాస్కర్, తరుణ్ భాస్కర్, వెంకటేష్ మహా, నిర్మాత సురేష్‌బాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ.. "ఈ చిత్రంలో నన్ను మునుపెన్నడూ చూడని సరికొత్త పాత్రలో చూస్తారు. ఈ చిత్రం నాకొక యుద్ధం లాంటిది. ఈ సినిమా తర్వాత దివ్యాంశకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు వస్తుంది. తెలుగు సాహిత్యం, కవిత్వం చదివి అది నా లోపలికి వెళ్లిపోయింది. కాబట్టి చెప్పినా చెప్పకున్నా నేను తెలుగు బిడ్డనే. నా నుంచి ఇక గ్యాప్ రాదు. రాబోయే 18 నెలల్లో ఆరు సినిమాలు రెడీ చేసి మీ ముందుకు తీసుకొస్తానని మాటిస్తున్నా. నిర్మాత రామానాయుడుకు నేనెప్పటికీ రుణపడి ఉంటా. కెరీర్ ఆరంభంలో ఆయన నన్నెంతో ప్రోత్సహించారు" అన్నారు. "ఈ చిత్రంలో విశ్వజనీనమైన కథ ఉంది. మా గురువు శంకర్ సినిమాలకు బ్రహ్మరథం పట్టారు తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడదే బాటలో శిష్యుడు చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నా. ఈ కాలానికి ఈ చిత్రం ఒక ట్రెండ్ సెట్టర్ అవుతుంది. ఈ సినిమా అందరి అంచనాలకు మించేలా ఉంటుంది" అన్నారు దర్శకుడు కార్తీక్ జి.క్రిష్. ఈ కార్యక్రమంలో టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్, దివ్యాంశ కౌశిక్ పాటు ఇతర చిత్ర బృందం పాల్గొంది.

# కథ 'ఊరి' చుట్టూ.. హిట్ కొట్టేట్టు




టాలీవుడ్‌లో ఒకప్పుడు పల్లెటూరి కథలు విరివిగా తెరకెక్కేవి. కొన్నాళ్లుగా పూర్తిస్థాయిలో కాకుండా అడపాదడపా విలేజ్ బ్యాక్‌డ్రాప్ కనిపించింది. రియలిస్టిక్ స్టోరీలకు ఆదరణ పెరుగుతుండడంతో మళ్లీ ఊరి కథలు తెరపైకి వస్తున్నాయి. కొన్నాళ్ల క్రితం వచ్చిన 'రంగస్థలం', 'సోగ్గాడే చిన్ని నాయనా', 'బంగార్రాజు' తదితర చిత్రాలు అలా వచ్చి విజయం సాధిం చినవే. ప్రతీకార గాథలు, కుటుంబ అనుబంధాలు... ఇలా ఈ ఏడాది ఒక్కో అంశంతో ఒక్కో చిత్రం పల్లెటూరి నేపథ్యంలో తెరకెక్కి హిట్ అందు కున్నాయి. ఇంకొన్ని రాబోతు న్నాయి. ఆ సినిమాలేంటో చూద్దామా..

అనుబంధాలే బలం.. బలగం : చిన్న సినిమాగా విడుదలై, ఊహించనంత పెద్ద విజయం అందుకున్న చిత్రం.. 'బలగం' తెలంగాణలోని ఓ మారుమూల పల్లెలో జరిగే ఈ కథ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. కుటుంబ బంధాలే ప్రధానంగా రూపొందిన ఈ కథ.. ఎంతోమందిలో మార్పు తీసుకొచ్చింది. పలు కారణాలతో మాట్లాడుకోని సోదరులను, బావ- బావమరిదిలను కలిపింది. ఎంతోమందితో కన్నీళ్లు పెట్టించిన ఈ స్టోరీ మంచి వసూళ్లతోపాటు ఎన్నో అంతర్జాతీయ అవార్డులు అందుకుంది. 'ఇది మన కథ' అని ఫీలైన కొందరు తెలంగాణలోని పల్లెల్లో తెరలు కట్టి మరీ ఈ చిత్రాన్ని ప్రదర్శించడం విశేషం. ప్రియదర్శి, కావ్య కల్యాణ్‌రామ్, మురళీధర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రూపా లక్ష్మి, జయరాం, విజయ్ లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాని 'జబర్దస్త్' ఫేమ్ వేణు ఎల్దండి (%ఎవఅబ ౕవశ్రీఖఱఅఱ%) తెరకెక్కించారు. మార్చి 3న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' (%ఖఝఓశీఅ జూతీఱఎవ ఙఱసవశీ%)లో స్ట్రీమింగ్ అవుతోంది.

వీర్లపల్లిలో దసరా.. : సింగరేణి సమీపంలోని వీర్లపల్లి అనే ప్రాంతం చుట్టూ అల్లుకున్న కథతో తెరకెక్కిన చిత్రం.. 'దసరా'. నాని, కీర్తిసురేశ్, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రల్లో దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించారు. వీర్లపల్లిలో రాజకీయం, మద్యపాన నిషేధం, ప్రతినాయకుడు హీరోయిన్‌పై మోజు పడడం, విలన్‌పై హీరో ప్రతీకారం తీర్చుకోవడం ఈ సినిమాలో కనిపిస్తాయి. వీటితోపాటు ధరణి (నాని), సూరి (దీక్షిత్‌శెట్టి), వెన్నెల (కీర్తిసురేశ్) స్నేహాన్ని, వారి మధ్య ప్రేమని చూడొచ్చు. వీర్లపల్లి వాతావరణానికి ప్రభావితులైన ప్రేక్షకులు సినిమాకి మంచి విజయాన్ని అందించారు. మార్చి 30న బాక్సాఫీసు ముందుకు వచ్చిన ఈ సినిమా రూ. 100 కోట్లకిపైగా వసూళ్లు సాధించి, నాని కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లో సందడి చేస్తోంది.

థ్రిల్ పంచిన విరూపాక్ష : థ్రిల్లర్/హారర్ జానర్ సినిమాలకు ప్రేక్షకుల్లో ప్రత్యేక క్రేజ్ ఉంటుంది. ఆ నేపథ్యంలో రూపొంది, ఏప్రిల్ 21న విడుదలైన 'విరూపాక్ష' చిత్రం ఆ అంచనాల్ని అందుకుంది. ఆడియన్స్‌ను భయపెట్టి.. రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. తాంత్రిక శక్తుల కాన్సెప్ట్‌తో రుద్రవనం అనే ఊరి నేపథ్యంలో ఈ చిత్రం రూపొందింది.

క్షుద్ర పూజలతో తమ చిన్నారుల్ని బలిస్తున్నారనే ఆరోపణలతో రుద్రవనం గ్రామస్థులు దంపతులను సజీవ దహనం చేయడం, మంటల్లో కాలుతూ ప్రాణం విడుస్తూ ఆ జంట ఊరిని శపించడం, వారి నోటి నుంచి ఏ మాటైతే వచ్చిందో 12 ఏళ్ల తర్వాత అది రుజువవడం, దాని వెనక ఉన్న గుట్టును హీరో రట్టు చేయడం.. ఇదీ ఈ సినిమా సారాంశం. సాయి ధరమ్‌తేజ్ హీరోగా దర్శకుడు కార్తీక్ దండు తెరకెక్కించిన ఈ సినిమాలో సంయుక్త కథానాయిక. ఈ సినిమా ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లో అందుబాటులో ఉంది. 2012లో బెదురులంకలో ఏం జరిగింది? : కార్తికేయ హీరోగా దర్శకుడు క్లాక్స్ 'బెదురు లంక 2012' 2012) చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నేహాశెట్టి కథానాయిక. టైటిల్‌కి తగ్గట్టే ఈ సినిమా కథ బెదురులంక నేపథ్యంలో సాగుతుంది.

## ఈసారైనా కలిసొచ్చేనా..




### రేపటినుంచి భారత్-ఆస్ట్రేలియా డబ్ల్యుటిసి ఫైనల్

లండన్ : లండన్‌లోని ఓవల్ మైదానం వేదికగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్(డబ్ల్యుటిసి) జూన్ 7 నుంచి ప్రారంభం కానుంది. ప్రతిష్ఠాత్మక డబ్ల్యుటిసి ఫైనల్ ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. ఐసిసి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఆరంభ సీజన్‌లో భారతజట్టు ఫైనల్‌కు చేరినా న్యూజిలాండ్ చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైంది. ఆ సీజన్ రెండేళ్లలో భారతజట్టు ఆడిన టెస్టులో సంచలన విజయాలను నమోదు చేసుకొని పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. కానీ రెండోస్థానంలో ఉన్న న్యూజిలాండ్ చేతిలో భారత ఓటమిని ఇప్పటికీ మరువలేక పోతోంది. ఇంగ్లండ్‌లోని లండన్ వేదికగా జరిగిన డబ్ల్యుటిసి గద కోసం జరిగిన ఫైనల్లో భారతజట్టు మూడున్నర రోజుల్లోనే ఓటమిపాలైంది. అప్పటి ఫైనల్లో భారత్ 8వికెట్ల తేడా ఓటమిపాలు కాగా.. ట్రోఫీని న్యూజిలాండ్ ఎగరేసుకుపోయింది. మళ్లీ రెండేళ్లపాటు 2022-23 సీజన్‌కు జరిగిన సిరీస్‌లలోనూ భారత్ 2వ స్థానంలో నిలిచి వరుసగా రెండోసారి డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరి రికార్డు నెలకొల్పింది. ఆస్ట్రేలియా జట్టు 66.67పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. భారతజట్టు 58.8పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరింది.

టీమిండియా బ్యాటర్లలో మిడిలార్డర్ బ్యాటింగ్ బాధ్యతలను అజింక్యా నిర్వర్తించాల్సి ఉంది. ఇటీవలికాలంలో రహానే అద్భుత ఫామ్‌లో ఉండడం భారత్‌కు కలిసి రానుంది. 2022లో ముంబయిలో ఆస్ట్రేలియాపై రహానే సెంచరీతో కదం తొక్కాడు. ఆ తర్వాత 2022-23 రంజీట్రోఫీ సీజన్‌లోనూ 2సెంచరీలతో, అద్భుత స్ట్రయిక్‌రేట్‌తో ఆకట్టుకున్నాడు.

## క్వార్టర్స్‌కు రూడ్



ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి 4వ సీడ్ కాస్పెర్ రూడ్ ప్రవేశించాడు. ప్రి క్వార్టర్‌ఫైనల్లో నార్వేకు చెందిన రూడ్ 7-6(7-3), 7-5, 7-5తో నికోలస్ జర్రీ(చిలీ)పై వరుససెట్లలో నెగ్గాడు. తొలి సెట్‌ను టై బ్రేక్‌లో చేజిక్కించుకున్న రూడ్.. రెండు, మూడు సెట్‌లు గెలిచేందుకు పోరాడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్ సుమారు 3గంటల 20నిమిషాలసేపు సాగిం చింది. క్వార్టర్‌ఫైనల్లో రూడ్.. 6వ సీడ్ హెూల్గర్ రూనే, సెరెండులో మ్యాచ్ విజేతతో తలపడనున్నాడు.

# సముద్ర తాబేళ్ల రక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు

## అటవీ భూముల ఆక్రమణ దారులపై కఠిన చర్యలు.
## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : జిల్లాలో అటవీ భూముల ఆక్రమణ దారులపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేటు లోని తన ఛాంబర్ లో జిల్లా స్థాయి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. అటవీ భూముల రక్షణ , సర్వే , జిల్లాలో హరిత వనాల పెంపకం , సముద్ర తీర ప్రాంత సంరక్షణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూముల ఆక్రమణలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అటవీ అధికారులను ఆదేశించారు. అటవీ రక్షణలో భాగంగా అటవీ సంపద అన్యాక్రాంతం కాకుండా, అక్రమ రవాణాలను అరికట్టేందుకు జిల్లాలో నిఘా చేపట్టాలని తెలిపారు. హరిత వనాల పెంపకంలో భాగంగా జూలై నెలలో 15000 మొక్కలు జియో టాగింగ్ చేసి, పూర్తి సంరక్షణ చర్యలతో నాటుటకు సిద్ధంగా ఉంచాలని ఫారెస్ట్ , జివిఎంసి అధికారులను ఆదేశించారు. పరవాడ మండలం, ఇస్లాంపేట గ్రామంలో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి సర్వే చేయాలని విఎమ్ఆర్డిఏ అధికారులను ఆదేశిచారు. విశాఖ ఆర్కే బీచ్ లో గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి పనులు చేయడం ద్వారా బీచ్ ప్రాంతం మొత్తం అదనపు లైట్లు మరియు ఆర్టిఫిషియల్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. దీని వలన సముద్ర తాబేళ్లు గుడ్ల ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయిందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ టర్టిల్ ఫ్రెండ్లీ బీచ్ ఏర్పాటుకు నో లైట్ జోన్లు ఏర్పాటు చేయాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు.

2022-23 ఆర్థిక సంవత్సరంలో 181 కేసులు బుక్ చేయడం జరిగిందని దీని ద్వారా 14.26 లక్షలు వసూలు చేయడం జరిగిందని డి ఎఫ్ ఓ అన్నారు. నాలుగు వన్యమృగాల కేసులు వివిధ దశలలో కోర్టులలో పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో గంజా పెంపకం , అక్రమ రవాణా లేకుండా చూడాలని , అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

కొన్ని ప్రాంతాల్లో అక్రమ ఇసుక మైనింగ్ జరుగుతుందని, అరికట్టాలని అధికారులను ఆదేశించారు. అటవీ అధికారులు రెవెన్యూ, సర్వే ల్యాండ్ అధికారులతో జాయింట్ సర్వే చేసి అటవీ భూముల సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , జిల్లా ఫారెస్ట్ అధికారి అనంత్ శంకర్ , జూ క్యురేటర్ నందిని సలారియా, జివిఎంసి జోనల్ కమీషనర్ శ్రీనివాస్ , ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిజ్ భూషణ్ నివాసానికి ఢిల్లీ పోలీసులు ..

న్యూఢిల్లీ : రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ (డబ్ల్యుఎఫ్ఐ) నివాసానికి మంగళవారం ఢిల్లీ పోలీసులు చేరుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలోని ఆయన నివాసానికి చేరుకున్న పోలీసులు బ్రిజ్ భూషణ్ సన్నిహితుల వాంగ్మూలాలను రికార్డు చేసినట్లు అధికారులు తెలిపారు. డ్రైవర్‌తో పాటు ఆయన నివాసంలో పనిచేసే పలువురి వాంగ్మూలాలను రికార్డు చేశామని అన్నారు. కేసు విచారణలో భాగంగా, సాక్ష్యాధారాల సేకరణ కోసం వాంగ్మూలాన్ని రికార్డు చేశామని అన్నారు. ఈ కేసు చాలా సున్నితమైనది కావడంతో ఎటువంటి సమాచారాన్ని మీడియాకు వెల్లడించలేమని అన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ప్రత్యేక దర్యాప్తు బఅందం 137 మంది వాంగ్మూలాలను రికార్డు చేసినట్లు సంబంధిత వర్గాల వెల్లడించాయి. మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు అతనిపై పోక్సో చట్టం కింద కూడా కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

# కేంద్రమంత్రిని ఆహ్వానించిన ఏయూ అధికారులు

## సదస్సుకు ముఖ్య అతిధిగా రావాలని ఆహ్వానం




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : ఆంధ్రవిశ్వవిద్యాలయం, అంబేద్కర్ చైర్ సంయుక్తంగా జూలై 1,2వ తేదీలలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు 'డిజైన్ థింకింగ్'కు ముఖ్య అతిధిగా రావాలని కేంద్ర సామాజిక న్యాయ, సాధికాతర మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నారాయణ స్వామిని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఆహ్వానించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచనలతో ఈ రోజు న్యూఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రిని కలసి ఏయూలో సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరై, సదస్సును ప్రారంభించాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంగా అంబేద్కర్ చైర్ నుంచి నిర్వహించిన వివిధ కార్యక్రమాలను అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ కేంద్ర మంత్రికి వివరించారు. మంత్రి సూత్రప్రాయంగా అంగీకారం తెలుపుతూ సదస్సుకు సంబంధించిన పూర్తి వివరాలు తమకు పంపాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఏయూ రిజిస్ట్రార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ షేక్ సులేమాన్ తదిరతులు పాల్గొన్నారు.

# 2023 నైరుతి-పశ్చిమ రుతుపవనాలపై ముందస్తు చర్యలు

## - రెవిన్యూ డివిజినల్ అధికారి హుస్సేన్ సాహెబ్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : రాబోయే రుతుపవనాల సందర్భంలో వరద నిర్వహణ కోసం అన్ని లోతట్టు ప్రాంతాలు మరియు ముంపు ప్రాంతాలను ముందుగా గుర్తించాలని రెవిన్యూ డివిజినల్ అధికారి హుస్సేన్ సాహెబ్ అధికారులను ఆదేశించారు . మంగళవారం సాయంత్రం తమ ఛాంబర్లో 2023 నైరుతి-పశ్చిమ రుతుపవనాల కోసం తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల తహిల్దార్లచే మండల స్థాయిలో లు, ఎలక్ట్రికల్, మెడికల్, మున్సిపల్ , వ్యవసాయం, పశుసంవర్ధక, అగ్నిమాపక మరియు టెలికమ్యూనికేషన్స్ తదితర శాఖల సమన్వయంతో సమావేశం నిర్వహించాలన్నారు. తుపాను షెల్టర్ల పరిస్థితిని పరిశీలించి మరమ్మతులు ఉంటే వెంటనే సరిచేయాలని మండల తహశీల్దార్‌లను ఆదేశించారు. జిల్లాలో సంబంధిత ప్రదేశాలలో అవసరమైన మందులు తగినంత నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య శాఖ అధికారులకు తెలిపారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, వైద్య, అగ్నిమాపక, రోడ్లు భవనాలు మరియు ఇతర శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో మాక్ డ్రిల్ వ్యాయామాలు నిర్వహించాలన్నారు . జివిఎంసి పరిధిలో శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి, తగు చర్యలు చేపట్టాలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కార్యాలయ ఏఓ మనోరంజిని , మెడికల్ , జివిఎంసి , పోలీస్ , తహసీల్దారులు , తదితరులు పాల్గొన్నారు .

# స్మార్ట్ నానో టెక్నాలజీలపై గీతం సదస్సు

సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్)** : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం మరియు ఖతార్‌లోని ఖతార్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా జులై 6 నుంచి 8వ తేదీ వరకు అంతర్జాతీయ సదస్సును విశాఖలోని గీతం ప్రాంగణంలో నిర్వహించనున్నాయని స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.శ్రీకృష్ణ తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి 50 మందికి పైగా శాస్త్రవేత్తలు ఈ అంతర్జాతీయ సదస్సుకు హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. సదస్సులో బయోమెటీరియల్స్, సోలార్ సెల్స్, సెమీకండక్టర్ టెక్నాలజీ, హైడ్రోజన్ ప్రొడక్షన్, స్మార్ట్‌నానో సెన్సార్స్, టిస్యూ ఇంజనీరింగ్, త్రిడి మరియు 4డి ప్రింటింగ్, హైటెక్ డివైజస్, ఇనార్గానిక్ మరియు సాఫ్ట్‌మెటీరియల్స్ తదితర అంశాలపై నిపుణుల ప్రసంగాలు ఉంటాయని సదస్సు కో కన్వీనర్ ప్రొఫెసర్ అనీమా దధిచి తెలిపారు. సదస్సులో పాల్గొనిదలచిన వారు జూన్ 15వ తేదీలోగా సదస్సు పేరిట ప్రారంభించిన వెబ్‌సైట్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగంలో గల కో కన్వీనర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు.

# ఆగస్టులో జిల్లా స్థాయి బాడీబిల్డింగ్ పోటీలు



గాజువాక పాత కర్నవానిపాలెం బిజెపి పార్టీ కార్యాలయంలో న్యూ పెంటమాంబ జిమ్ సభ్యులు బిజెపి గాజువాక అసెంబ్లీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావుని కలిశారు. ఆగస్టు పదవ తేదీన జరగనున్న జిల్లాస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు ఆహ్వానం పలికారు.

ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ న్యూ పెంటమాంబ జిమ్ క్లబ్ ప్రతినిధి రామోజీ ఆధ్వర్యంలో జరగబోయే బాడీ బిల్డింగ్ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 500 మంది క్రీడాకారులు పాల్గొంటారని, గెలుపొందిన వారికి నగదు బహుమతులు సర్టిఫికెట్ మెడల్స్ అందజేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదగంట్యాడ బీజేపి మండల ఉపాధ్యక్షురాలు కే.వరలక్ష్మి ,జిమ్ కోచ్ ప్రసాద్ రెడ్డి ,వేణుగోపాల్ రెడ్డి , జగన్ రెడ్డి , పలువురు బిల్డర్లు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్, ఇండోర్ స్టేడియంలలో మౌలిక వసతుల కల్పన

## జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : భీమిలి ఫుట్బాల్ గ్రౌండ్, ఇండోర్ స్టేడియంలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఒకటవ జోన్ పరిధిలోని తగరపువలస, భీమిలిలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి లోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విన్నపము మేరకు ఫుట్ బాల్ గ్రౌండు, ఇండోర్ స్టేడియంలలో మౌలిక వసతులైన విద్యుత్, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్, తాగునీరు, ప్రహరీ మొదలైనవి కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముందుగా అత్యవసర పనులకు అంచనాల తయారుచేసి అనుమతి తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తగరపువలస దివిస్ పార్క్ ప్రధాన కాలువకు వెంటనే షిల్ట్ తీయించి శుభ్రపరచాలన్నారు. భీమిలి ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రభుత్వ, ప్రైవేట్ గోడలపై వ్యాపార ప్రకటనలు అతికించి ఉన్నాయని, వాటిని వెంటనే తొలగిస్తూ సంబంధిత వ్యాపార ప్రకటనల యజమానుల నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భీమిలి డంపింగ్ యార్డ్ ను సందర్శించి అక్కడ సేంద్రీయ ఎరువు తయారు చేసే విధానాన్ని పరిశీలించి వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. డంపింగ్ యార్డ్ లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించాలని శానిటరీ సూపర్వైజర్ ను ఆదేశించారు. భీమిలి ప్రధాన రహదారులు సరిగా శుభ్రం చేయడంలేదని, ప్రధాన రహదారులను వెంటనే శుభ్రపరచాలని జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రామును ఆదేశించారు. ప్రతి బుధవారం నిర్వహించే యువజన చార్జీల డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించి వసూలు వేగవంతం చేయాలని శానిటరీ కార్యదర్శులను ఆదేశించారు.

# పోలీసు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకే వైద్య పరీక్షలు

## పోలీసు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకే వైద్య పరీక్షలు



విజయనగరం : జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న క్రింది స్థాయి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు తిరుమల మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో ఉచితంగా వైద్య పరీక్షలను జిల్లా పోలీసు కార్యాలయంలోజూన్ 6న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ముఖ్య అతిధిగా హాజరై, ఉచిత వైద్య పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న ఉద్యోగులు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వలన వారి ఆరోగ్య సమస్యలను గుర్తించక అర్ధంతరంగా మృతి చెందడం లేదా తీవ్రమైన అనారోగ్యానికి గురికావడం జరుగుతున్నాయన్నారు. ఇటీవల కాలంలో ఈ సమస్య మరింత తీవ్ర రూపందాల్చిన కారణంగా జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న కొద్దిమంది ఉద్యోగులు చిన్న వయస్సులోనే అర్ధంతరంగా మృత్యువాత పట్టారన్నారు. ఇటువంటి సంఘటనలు జిల్లా పోలీసుశాఖకు, సంబంధిత కుటుంబానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందన్నారు. పోలీసు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ సమస్యను అధిగమించడానికి జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న హెూంగార్డు నుండి పై స్థాయి అధికారి వరకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలను గుర్తించి, అవసరమైన చికిత్స అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పోలీసు ఉద్యోగుల వైద్య పరీక్షల రిపోర్టులను కూడా డిజిటలైజ్ చేసి, భద్రపర్చి, ప్రతీ ఏడాది వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్యంపై శ్రద్ధవహించనున్నామన్నారు. పోలీసు ఉద్యోగులు కూడా ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు అవసరమైన వైద్య పరీక్షలను సకాలంలో చేసుకొని, తగిన వైద్యం పొందే విధంగా శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ ఎం.దీపిక సూచించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com